
నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం 25 ఏప్రిల్ 2023



పరిశ్రమల ఏర్పాటుకు సహకారం

- మహేంద్ర పరిశ్రమ యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు





నవతెలంగాణ-జహీరాబాద్

పరిశ్రమల ఏర్పాటుకు తాము అన్ని విధాలా సహకరిస్తామని మహేంద్ర పరిశ్రమ యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని మహింద్ర అండ్ మహింద్ర పరిశ్రమలో విద్యుత్ వాహనాల తయారీ యూనిట్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ 2013లో ట్రాక్టర్ ప్లాంట్‌ను నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌తో కలిసి ప్రారంభించామని, నేడు ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. నేడు సైన్స్ టెక్నాలజీ అభివద్ధి చెందింది. పరిశ్రమల్లో ఉత్పత్తిలో మార్పులు ఎక్కువగా వస్తున్నాయి. దీంతో స్థానిక యువతకు ఉపాధి లభిస్తుంది' అని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు తాము అన్ని విధాలా సహకరిస్తామన్నారు. పరిశ్రమల నిర్వాహకులు కార్మికుల సంక్షేమం చూసుకోవాలన్నదే తమ లక్ష్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వం, మంత్రి కేటీఆర్ పరిశ్రమల స్థాపనకు చేస్తున్న కషి అభినందనీయమన్నారు. కార్మికులు, ప్రభుత్వం, యజమానులు కలిస్తేనే ఆ రాష్ట్రం అన్ని విధాలా అభివద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్మికులపై రకరకాల వత్తిడిలను పెంచుతోందన్నారు. రాష్ట ప్రభుత్వం కార్మికుల పక్షాన ఆలోచించడం మంచి పరిణామమన్నారు. ఈ విధానాన్ని ఎళ్లవేళలా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. మంచికి, అభివద్ధికి తమ సంఘం అన్ని విధాలా సహకరిస్తుందని చెప్పారు. మహేంద్ర అండ్ మహేంద్ర పార్ట్నర్ ఐఎఫ్సి కంట్రీ హెడ్ వెండి ఓనర్ మాట్లాడుతూ తమ సంస్థ 100 దేశాల్లో పెట్టుబడులు పెట్టి ఉత్పత్తి రంగాలను ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం తమకు అన్ని విధాలా సహకరించినందున ఇక్కడ పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టి విద్యుత్ వాహనాలను ఉత్పత్తి చేసే కేంద్రాన్ని మహేంద్ర అండ్ మహేంద్రతో కలిసి ఏర్పాటు చేశామన్నారు. భారత దేశంలో ఇప్పటికీ ఏడు మిలియన్ డాలర్ల పెట్టుబడులను పెట్టినట్లు తెలిపారు. మహేంద్ర అండ్ మహేంద్ర సీఈవో సుమన్ మిశ్రా మాట్లాడుతూ అంచలంచెలుగా ఎదుగుతున్న తమ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. స్థానిక యువతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ నిమ్జ్ పరిశ్రమల్లో మంత్రి కేటీఆర్ శంకుస్థాపన అనంతరం కొన్ని పరిశ్రమలు అనుమతులు పొందాయన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల ప్రిన్సిపల్ సెక్రెటరీ మహేంద్ర అండ్ మహేంద్ర అధికారులు శంకర్ నారాయణ రాజీవ్ గోయల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ విష్ణువర్ధన్ రెడ్డి మహేంద్ర స్థానిక పరిశ్రమ అధికారులు కెవిఎన్ ప్రసాద్, రామ్, సుధాకర్, అనిల్ కుమార్, రాందాస్, ప్రదీప్ గౌడ్, ఆర్‌డీవో రమేష్‌బాబు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, తహసీల్దార్ స్వామి, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, యూనియన్ నాయకులు కనకారెడ్డి, వీరయ్య గౌడ్, అంజయ్య. డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు మహంకాళి శుభాష్, చందు, తంజీమ్, రాములు యాదవ్, సయ్యద్ మహెూద్దీన్, జహంగీర్,రాములు నేత, బాబి, చందు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చుక్క రాములు ప్రసంగం

మహేంద్ర అండ్ మహేంద్ర ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి కేంద్రం ప్రారంభోత్సవ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, మహేంద్ర అండ్ మహేంద్ర యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు ప్రసంగం సభికులను, మంత్రిని ఆకట్టుకుంది. మంగళవారం జహీరాబాద్‌లోని మహేంద్ర అండ్ మహేంద్ర పరిశ్రమలో రూ.వెయ్యి కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. 'కార్మికులు, పరిశ్రమ యాజమాన్యం, ప్రభుత్వం సవ్యంగా ఉంటే ఆ రాష్ట్ర అభివద్ధి చెందుతుంది. రాష్ట్రంలోకి పెట్టుబడులు వస్తాయి' అని చుక్క రాములు అనడంతో... ఆ మాటలకు ఆకర్షితులైన మంత్రి కేటీఆర్ హర్షద్వానాలతో ఆయనను అభినందించారు. సీఐటీయూ యూనియన్ రాష్ట్ర అభివద్ధికి, కార్మికులు, యాజమాన్యాల సంక్షేమానికి అన్ని విధాలా కషి చేస్తుందని చుక్క రాములు అన్నారు. అపార అనుభవం కలిగిన చుక్క రాములు మహేంద్ర యాజమాన్యాన్ని అన్ని విధాలా ఒప్పించగలుగుతున్నారని కార్మికులు చర్చించుకున్నారు.

'భారత రాజ్యాంగాన్ని, సామాజిక న్యాయాన్ని కాపాడుకుందాం. కుల వివక్షను అంతం చేద్దాం. మతోన్మాద, విచ్చిన్నకర శక్తులను ప్రతిఘటిద్దాం. మనువాదాన్ని మట్టుబెడదాం' అనే నినాదంతో.. సామాజిక చైతన్యం కల్పిస్తూ కేవీపీఎస్, ఇతర సామాజిక సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్‌ను మహనీయుల మాసంగా నిర్వహిస్తున్నారు. కేవీపీఎస్, సీఐటీయూ, రైతు సంఘం, వ్యకాస, వృత్తి సంఘాలు, దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ సంఘాలు వివిధ రూపాల్లో కార్యక్రమాలు చేపట్టాయి. కేవీపీఎస్ పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్ర, జనజాతర నిర్వహిస్తుండగా.. సీఐటీయూ సామాజిక వారోత్సవాలు నిర్వహించింది. తొలిసారిగా జిల్లాలోని దళిత సంఘాలన్నీ కలిసి భీం ర్యాలీ నిర్వహించాయి. స్వేరోస్ బీమ్ దీక్ష చేపట్టాయి. ఈ నెల 26న జరిగే 'పూలే, అంబేద్కర్ జన జాతర' కార్యక్రమం సందర్భంగా నీలిదండు ర్యాలీ, ఆట.. పాట.. మాట కార్యక్రమాలు నిర్వహించేందుకు కేవీపీఎస్ ఏర్పాట్లు చేసింది.



పూలే, అంబేద్కర్.. జన జాతర

- సామాజిక చైతన్యం కల్పించేందుకు సందేశ్ యాత్రలు
- ఏప్రిల్ మాసమంతా మహనీయుల జయంతి వేడుకలు
- 26న పూలే, అంబేద్కర్ జన జాతర • ఆట.. పాట.. మాట కార్యక్రమాలు
- ప్రొపెసర్ సీ.కాశీం, స్కైలాబ్‌బాబు, స్వర్ణక్క మచ్చ దేవెందర్ హాజరు
- మనువాదంపై ఐక్య పోరాటానికి కేవీపీఎస్, ఇతర సామాజిక సంఘాల కార్యాచరణ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో సామాజిక న్యాయం కోసం పోరడుతున్న కేవీపీఎస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వృత్తి సంఘాలతో పాటు వర్గ సంఘాలైన సీఐటీయూ, రైతు, వ్యకాస ఈసారి మనువాదంపై పోరాటాన్ని ఎక్కు పెట్టాయి. బీజేపీ, ఆర్ఎస్ఎస్ భారత రాజ్యాంగాన్ని దెబ్బతీసేలా నిర్ణయాలు చేస్తున్న తరుణంలో సామాజిక సంఘాలు, శ్రేణులు ఐక్యంగా మనువాదానికి వ్యతిరేకంగా గొంతు విప్పి పోరాటాలు చేస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ మాసంలో మహనీయులైన జ్యోతిరావుపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ జయంతులను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించినా.. ఆయా సామాజిక సంఘాలు కూడా ప్రత్యేకంగా వేడుకల సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహనీయుల విగ్రహాల వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. పట్టణ కేంద్రాల్లో భీమ్ ర్యాలీలు నిర్వహించారు. అంతకుముందు సమావేశాలు, సదస్సులు నిర్వహించారు.

రేపు పూలే, అంబేద్కర్ జన జాతర

కేవీపీఎస్, వృత్తి సంఘాలు, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 26న పూలే, అంబేద్కర్ జనజాతర కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇప్పటికే కేవీపీఎస్ ఆధ్వర్యంలో పోస్టర్లు, కరపత్రాలు వేసి విస్తృతంగా పంచి ప్రచారం చేశారు. అంతకుముందు పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్రల్ని అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించారు. ఈ నెల 26న సాయంత్రం 5 గంటలకు స్థానిక ఐబీ నుంచి నీలిదండు ర్యాలీ ప్రారంభం కానుంది. అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో జరిగే జనజాతర కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి, ఇతర దళిత, బహుజన కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలుంటాయి. ఆట.. పాట.. మాట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ జనజాతర కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఉస్మానియా యూనిర్సిటీ ప్రొపెసర్ సీ.కాశీం, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు, ఉద్యమ గాయని స్వర్ణక్క, బహుజన వాగ్గేయకారుడు మచ్చ దేవెందర్, డిక్కీ సౌత్ ఇండియా ఉపాధ్యక్షులు చంటి రాహుల్ కిరణ్, కేవీపీఎప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, సామాజిక సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రసంగించనున్నారు.

మనువాదంపై యుద్ధం

రాజ్యాంగాన్ని రద్దు చేసి మనువాదాన్ని తీసుకురావాలని చూస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా సామాజిక తరగతులు పెద్ద ఎత్తున పోరాటాల్సిన అవసరముంది. దేశంలో మనువాద భావజాలాన్ని వ్యాప్తి చేయడం ద్వారా దళిత, బహుజన, మైనార్టీ వర్గాలను చాతుర్వర్ణ వ్యవస్థలోకి తీసుకెళ్లే కుట్రలు జరుగుతున్నాయి. మనువాద సిద్ధాంతాన్ని మట్టుపెట్టేందుకు దళితులు, గిరిజనులు, బహుజనులు, మైనార్టీలు, మహిళలు, కార్మికులు, వృత్తిదారులు, రైతులు, కర్షకులు సంఘటితమై పోరాడాలి. ఏప్రిల్ ను మహనీయుల మాసంగా నిర్వహించడం జరుగుతుంది. కేవీపీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్ర లు, జన జాతరలు నిర్వహిస్తుంది. ఈ ఏడాది కూడా 26న సంగారెడ్డి పట్టణంలో జరిగే జనజాతరకు జిల్లాలోని సామా జిక శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుని కోరుతున్నాం.



- అతిమేల మాణిక్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

మహనీయుల బాటలో నడుద్దాం



సామాజిక అణచివేత, కుల వివక్షణకు వ్యతిరేకంగా పోరాడి సామాజిక వర్గాలకు మార్గదర్శకులుగా నిలిచిన మ హనీయుల బాటలో నడవాలి. జ్యోతిరావుపూలే, అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాల కోసం పని చేయాలి. మను వాదం ప్రమాదాన్ని ఎండగట్టేందుకు సామాజిక వర్గాలన్నీ ఐక్యం కావాలి. ఇప్పటికీ సామాజిక అణచివేత, కుల వివక్ష కొనసాగుతుంది. దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయి. మరో పక్క రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ ప్రయత్నిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో సామాజిక సంఘాలన్నీ కలిసి పని చేయాలి. అందుకే ఏప్రిల్ మాసంలో మహనీయుల మాసంగా కేవీపీఎస్ నిర్వహిస్తూ పూలె, అంబేద్కర్ సందేశ్ యాత్ర, జన జాతర నిర్వహిస్తుంది.

- అశోక్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి

నిజాంపేటలో అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నిజాంపేట



ముస్లిం మైనారిటీల రిజర్వేషన్షపై కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం నిజాంపేట మండలకేంద్రంలో మండలంలోని పలు గ్రామాల ముస్లిం మైనారిటీలు కేంద్ర హెూమ్ మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హిందూ ముస్లింలు సోదర భావంతో మెదులుతుంటే బీజేపీ ప్రభుత్వం చిచ్చుపెట్టేలా వ్యవరిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ గౌస్, అబ్దుల్ పాషా, ఫిరోజ్, షబ్బీర్, ఎండి అజీజ్, ముస్తఫా, అలీ హుస్సేన్, హైమద్, అయుబ్, ఉస్మాన్, ఇంతియాజ్, షాదుల్, సాదక్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలపై కందిరీగల దాడి



నవ తెలంగాణ కొండపాక

ఉపాధి హామీ కూలీలపై కందిరీగలు దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని జప్తినాచారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలోని బొందకుంట వద్ద ఉపాధి హామీ పని చేసుకుంటున్న ఐదుగురిపై కందిరీగలు దాడి చేశాయి. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కొండపాక 108 సిబ్బంది, మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ రమేష్ సంఘటనా ప్రాంతానికి వెళ్లి బాధితులను అంబులెన్స్‌లో తరలించారు. వారికి ప్రథమ చికిత్స చేస్తూ సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

అరగంటలోనే గొంతు ఆపరేషన్ చేసి అమ్మాయి ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ వైద్య బృందం

నవ తెలంగాణ-సిద్దిపేట



గొంతు నొప్పి, శ్వాస ఇబ్బందులతో ఆసుపత్రికి వచ్చిన అమ్మాయిని అరగంటలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆపరేషన్ చేసి, అమ్మాయికి ప్రాణం పోసిన సంఘటన సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. ఆపరేషన్ చేసి అమ్మాయి ప్రాణం కాపాడిన వైద్య బృందానికి ప్రజల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. సిద్దిపేట పట్టణానికి చెందిన కీర్తన గొంతు సమస్యతో బాధపడుతూ గత నెల రోజుల క్రితమే హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. గొంతుకు సంబంధించి ఆపరేషన్ చేయించారు. గొంతు వ్యాధి నయం కాలేదు. పదిహేను రోజుల క్రితం అమ్మాయికి గొంతు నొప్పితో పాటు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారడంతో మరోసారి హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేసి ట్రీట్మెంట్ తీసుకున్నారు. సోమవారం ఒక్కసారిగా అమ్మాయికి శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారడంతో అమ్మాయి తల్లిదండ్రులు హుటాహుటిన సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెళ్లిన అరగంటలోపే ఈఎన్‌టీ స్పెషలిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగరాజు తమ వైద్య బృందంతో కలిసి గొంతు (స్వరపేటిక) ఆపరేషన్ చేసి అమ్మాయి ప్రాణాలను కాపాడాడు. ఏ మాత్రం ఆలస్యం చేసిన అమ్మాయి ప్రాణాలకే ప్రమాదం ఉండేదని, సమయానికి తీసుక రావడంతో అమ్మాయి ప్రాణాలను కాపాడగల మనీ డాక్టర్ నాగరాజు తెలిపారు. ఇలాంటి వ్యాధి లక్షల మందిలో ఒక్కరికి వస్తుందని, అలాంటిదే కీర్తనకు వచ్చిందని తెలిపారు. సిద్దిపేటలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేసి, పేద బిడ్డలకు వైద్యం అందిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు కి తమ ఎల్లవేళలా రుణపడి ఉంటామని, అలాగే తమ బిడ్డ ప్రాణాన్ని కాపాడిన వైద్య బృందానికి తల్లిదండ్రులు మమత, ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్ విమల థామస్, సూపర్డెంట్ కిషోర్ ,డాక్టర్ ముజీబ్, అనస్థీషియా డాక్టర్ చందర్, డాక్టర్ అనుపమ, డాక్టర్ సురేష్, డాక్టర్ సంతోష్ వైద్య బృందంలో ఉన్నారు.

గజ్వేల్ కోర్టు భవనానికి నిధులు మంజూరు

నవతెలంగాణ -గజ్వేల్: గజ్వేల్ కోర్టు నూతన భవనానికి ఆదివారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం రూ.11.50 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న భవనంలో కాకుండా మరోచోట నూతన భవనాన్ని నిర్మించుకోవాలని 5 ఎకరాల 12 గంటల భూమిని ప్రభుత్వం కేటాయించింది. వెంటనే పనులు ప్రారంభించుకోవాలని సూచించింది. ప్రస్తుత భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో స్థానిక న్యాయవాదులు నూతన భవనంతో పాటు గజ్వేల్ సబ్ కోర్టు మంజూరు చేయాలని డిమాండ్తో నిరాహార దీక్షలు చేపట్టారు. గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేసిన పార్థసారథి నేతృత్వంలో న్యాయవాదులు ఆందోళనలు చేపట్టారు. వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును కలిసి సమస్యను వివరించారు. దీంతో నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ బార్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ కోర్టు భవనం సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన గజ్వేల్ కోర్టు భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన భవనానికి మోక్షం కలిగింది.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి







- ఈ నెల 29న లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలి
- మద్దూరు దూల్మిట్ట మండలాల్లో సీఐటీయూ జీపుజాత

నవతెలంగాణ-మద్దూరు

హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జీపుజాత మద్దూరు దూల్మిట్ట మండల కేంద్రాలకు చేరుకుంది. హమాలీ కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దాసరి కళావతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల మాదిరిగానే హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బస్తాలు మోస్తున్నప్పుడు ప్రమాదాలు జరిగితే వారికి ఎలాంటి నష్టపరిహారం ప్రభుత్వం నుండి అందడం లేదని తెలిపారు. హమాలీ కార్మికులు సహజ మరణం చెందితే రూ.ఆరు లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, గాయాలయితే పని దినాలకు వేతనాలు లెక్క కట్టి వేతనం చెల్లించాలని కోరారు. ప్రతి హమాలీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, గుర్తింపు కార్డు కల్పించి అన్ని విధాల వైద్యం సహకారాలు అందించాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు నిండిన ప్రతి హమాలీ కార్మికునికి రూ.6 వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా హమాలీ కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 29న లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మామిడాల కనకయ్య, నాయకులు సంతోష్, హమాలీ యూనియన్ అధ్యక్షులు అల్ల రమేష్, కార్మికులు చిలుక పర్శరాములు, మోత్కూరి బాబు, పిట్టల నరేష్, ఇట్టమైన ప్రభాకర్, బోయిని నర్సింలు, పుల్లూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 29న లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే జీపుజాతను సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గోపాలస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో సుమారు 5 లక్షల మంది హమాలీలు పని చేస్తున్నారని ప్రభుత్వ, ప్రవేటు సంస్థలు సివిల్ సప్లై, మార్కెట్ యార్డ్ కోల్డ్ స్టోరేజ్, సిమెంట్ గోదాములు, కూరగాయలు, పండ్ల మార్కెట్ ఇలా అనేక ప్రజా పంపిణీ వ్యవస్థ లో రకరకాలుగా రోజుకు 10 నుంచి 12 పనులు చేస్తూ ప్రభుత్వానికి అనేక రకాలుగా సేవలు చేస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి,సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్,హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడాల కనకయ్య, అమ్ముల బాల నర్సయ్య జిల్లా కమిటీ సభ్యులు రాళ్లబండి భాస్కర్,రేపాక కుమార్, హమాలీలు పాక వెంకటేష్,కడవేరుగు బాబు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: హమాలీ కార్మికులకు సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు జిల్లా మామిడాల కనకయ్య డిమాండ్ చేశారు. సోమవారం జీపుజాత కార్యక్రమం చేర్యాల అంబేద్కర్ చౌరస్తాలో ప్రారంభించారు. చేర్యాల నుంచి మద్దూరు, ధూళిమిట్ట మీదుగా నంగునూరు మండల కేంద్రానికి చేరుకుంది. నంగునూరులో కనకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బస్తాలు మోస్తున్నప్పుడు ప్రమాదాలు జరిగితే వారికి ఎలాంటి నష్టపరిహారం ప్రభుత్వం నుండి అందడం లేదని తె లిపారు. అం దు కని ప్రభుత్వం వెంట నే హమాలీ కార్మికులకు ప్రమాదాలు వాటిలినప్పుడు నష్ట పరిహారం అందే విధంగా చూడాలని పేర్కొన్నారు.

సహజ మరణం చెందితే ఆరు లక్షలు, ప్రమాదవశాస్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు, గాయాల పాలైతే పని దినాలకు వేతనాన్ని లెక్క కట్టించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు కల్పించి అన్ని విధాల సహకారాలు అందించాలని కోసం ఈ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికుడికి ఆరు వేల రూపాయలు పెన్షన్ అందించాలని,ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా హమాలి కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్, హమాలీ యూనియన్ మండల అధ్యక్షులు అనరాజు ఎల్లయ్య,నాయకులు బాలరాజు,సంతోష్, గౌరబోయిన శ్రీనివాస్, కిషన్, యాదగిరి, కనకయ్య, మైసయ్య, చంద్రయ్య, బాల్ నర్స్, హనుమంతు పాల్గొన్నారు.

ఫైలేరియా మెడికల్ కిట్ల పంపిణీ



నవతెలంగాణ-కోహెడ: మండల కేంద్రంతో పాటు మండంలోని బస్వాపూర్ గ్రామంలో బోధకాలు సోకిన వారికి మెడికల్ కిట్‌లను పంపిణీ చేశారు. బస్వాపూర్ గ్రామంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, మండల కేంద్రంలోని గ్రామపంచాయితి కార్యాలయం వద్ద సోమవారం ఫైలేరియా వ్యాధిగ్రస్తులు 60 మందికి ఉచిత కిట్స్‌ను సర్పంచ్ పెర్యాల నవ్య దెవేందర్‌రావు, ఫ్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దెవేందర్‌రావులు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ యాదఅశోక్, డాక్టర్ నిమ్రాతరుణం, ఫార్మసిస్ట్ సమ్మయ్య, ఏఎన్ఎం మంజూల, ఆశాలు కొంకటి అశ్విని, వెల్దండి కవిత, మొగురం పద్మ, పొన్నాల పుష్ప, కార్యదర్శి దెవేందర్, కారోబార్ తలారి అనిల్, బస్వాపూర్ గ్రామంలో ఏఎన్ఎం స్వరూప, సునిత, వనిత, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వానతో ఆగమాగం

- అకాల రాళ్ల వర్షానికి దెబ్బతిన్న వరిపొలాలు

నవతెలంగాణ-మద్దూరు


మండలంలో సోమవారం కురిసిన వడగండ్ల వానతో రైతులు ఆగమాగమయ్యారు. మద్దూరు మండలంలోని అన్ని గ్రామాలలో ఈదురు గాలులతో కూడిన అకాల రాళ్ల వర్షం కురవడంతో వరి పంటలు పూర్తిగా ధ్వంసమైంది. రాళ్ల వర్షంతో వరి పంటచేలు నేలకొరిగాయి. నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని, రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ-తొగుట: మండల పరిధిలోని పెద్ద మాసాన్ పల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం వడగండ్ల వర్షం కురిసింది. కురిసిన వర్షానికి వడ్లు రాలిపోవడం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి: అకాల వర్షానికి మండలంలోని ఆయా గ్రామాల్లో వరి, మొక్కజొన్న పంటలు సోమవారం నెలకొరిగాయి. కల్లాల్లో ఆరబోసిన వరిధాన్యం, మొక్కజొన్న వర్షానికి తడిసి ముద్దయ్యాయి. వర్షాల వల్ల రైతులు తీవ్ర అందోళన చెందుతున్నారు. వర్షానికి తడిసిన వరిధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంట అంక్షలు లేకుండా కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని చుంచనకోట, కొత్త దొమ్మాట, ఆకునూరు, రాంపురం గ్రామాలలో సోమవారం సాయంత్రం బలమైన ఈదురుగాలతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. ఈదురు గాలి వల్ల పట్టణ కేంద్రంలోని శ్రీరాం రాజు ఇంటిపై రేకులు లేచి పోయాయి. తృటిలో ప్రమాదం తప్పింది.

నవతెలంగాణ-నంగునూరు: ఉదయం ఎండ తీవ్రత సాయంత్రం వేళల్లో వర్షం పడటంతో రైతులు కన్నీళ్ల పెడుతున్నారు. వరుసగా మూడు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ఉదయం తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడం సాయంత్రం వేళలో మళ్లీ వర్షం కురియడంతో రైతులు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. నంగునూరు మండలంలో ఎక్కడ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 50 శాతం వరకు ధాన్యం వచ్చి చేరింది. ధాన్యం తడవకుండా రైతుల తిప్పలు అంతా ఇంతా కాదు. రెండు మూడు రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వ మాటలు ఆర్బాటలకే పరమిత మవుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఇంతవరకు ఏర్పాటు చేయలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇంకా నాలుగైదు రోజులు పట్ట వచ్చిని అధికారులు చెబుతున్నారు.









ఘనంగా ప్రారంభమైన కుంభమేళ

- పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని రాఘవపూర్-ఉన్నాపూర్ శివారులో మంజీర నది తీరాన గల పంచవటి క్షేత్రంలో సోమవారం గరుడ గంగా కుంభమేళ ఘనంగా ప్రారంభమైంది. ఈ కుంభమేళలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు నారాయణఖేడ్ భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ పాల్గొని గంగ మాతకు పూజలు చేశారు. కాగా పుణ్యక్షేత్రంలో ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జహీరాబాద్ డీఎస్పీ రఘు ఆధ్వర్యంలో.. సీసీ కెమెరాల నిఘాతో జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్ , ఎస్సై వినయ్ కుమార్ పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- సోమవారం 29 అర్జీల స్వీకరణ : అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా నలు మూలల నుండి వివిధ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజల నుండి ఆయన వినతులను స్వీకరించారు.భూ సమస్యల పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరీ, ఆసరా పెన్షన్లు, ఉపాధి కల్పనకు, దివ్యాంగుల ఉపకరణాలు, తదితరాలపై (29) దరఖాస్తులు వచ్చాయని, అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి (13) అర్జీలు అందగా, గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఐసిడిఎస్, హౌసింగ్, వ్యవసాయ, వైద్య ఆరోగ్య, తదితర శాఖలకు సంబంధించి (16) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోవివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారి అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్‌ను పుష్పగుచ్ఛంతో స్వాగతించిన పులిమామిడి రాజు

నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం జహీరాబాద్ పర్యటనకు వచ్చిన విషయం విధితమే. కాగా ఆయనకు పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు పుష్పగుచ్ఛంగా ఘన స్వాగతం పలికారు.



బీఆర్ఎస్ ప్రతినిధుల మహాసభకు తరలిరండి

నవతెలంగాణ-రామచంద్రాపురం

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళ వారం పటాన్చెరులో నిర్వహించనున్న ప్రతినిధుల మహాసభను విజయవంతం చేయాలని, ప్రతి గల్లీ నుండి కార్యకర్తలు తరలి రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం తెల్లాపూర్ మున్సిపల్‌తో పాటు, రామచంద్రాపురం భారతినగర్ డివిజన్ల ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీరప్ప జాతరలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలంలోని పోసా నిపేట, అల్మాయిపేట గ్రామాల్లో సోమ వారం జరిగిన బీరప్ప స్వామి జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల నిర్వాహ కులు, బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. ఆలయాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, వైస్ ఎంపీపీ పట్లోళ్ల మహేశ్వర్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నాగభూషణం, మాజీ ఎంపీపీ రామ గౌడ్, చందం పేట సర్పంచ్ నాగిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, గంగా ధర్, అనిల్ రెడ్డి, రాజు, ప్రభాకర్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బీరప్ప జాతరలో పట్నం మాణిక్యం

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని మద్దికుంటలో జరు గుతున్న శ్రీ బీరప్ప కామరాతి మహంకాళి జాతరలో డీసీసీబీ చెర్మెన్ పట్నం మాణిక్యం పాల్గొన్నారు. తన వంతుగా రూ.50వేల విరాళాన్ని అందజేశారు. గ్రామప్రజలు, కురుమ సంఘం నాయ కులు ఆయన్ను ఘనంగా ఆహ్వానించి, పూలమాల శాలువాతో సత్కరించారు.



రూ.15 లక్షలతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని అంతారం గ్రామం లో రూ.15 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీరోడ్డు పనులను మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ, జెడ్పిటిసి సభ్యురా లు మీనాక్షి, సర్పంచ్ ఎడ్లశంకర్‌తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సహకారంతో (యంజీఎన్ఆర్ఇజీఎస్) నిధులను భారీగా మంజూరు చేస్తున్నారని, వారి హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. పల్లెలను పట్టణాల మాదిరిగా అభివృద్ధిలో తేవడమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు మోహన్, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకే కంటి వెలుగు

నవతెలంగాణ-అమీన్‌పూర్



తెలంగాణ రాష్ట్రంలో వందశాతం అంధత్వ నివారణే లక్ష్యంగా ముఖ్య మంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్ర మాన్ని ప్రారంభించారని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధి లోని జయలక్ష్మి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిప ల్ పరిధిలోని అన్ని వార్డుల్లో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు పటాన్‌చెరులో గులాబీ పండుగ

- హాజరుకానున్న 8 వేల మంది ప్రతినిధులు..
- గ్రామాల నుంచి ర్యాలీగా పటాన్చెరుకు..
- జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాట్లు పూర్తి
- రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-అమీన్‌పూర్

22 సంవత్సరాల గులాబీ పండుగకు పటాన్చెరు పట్టణం సిద్ధమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సూచనలకు అనుగుణంగా.. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని.. నేడు పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ కేంద్రంగా పార్టీ ప్రతినిధుల మహాసభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని 55 గ్రామపంచాయతీలు, మూడు మున్సిపాలిటీలు, మూడు డివిజన్ల పరిధి నుండి 8 వేల మంది కార్యకర్తలు ప్రతిని ధుల మహాసభకు హాజరు కాబోతున్నారన్నారు.

సోమవారం అమీన్పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి నివా సంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతినిధుల మహాసభ ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు. నేటి(మంగళవారం) ఉదయం 8 గంటలకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్ల పరిధిలో పండగ వాతావరణంలో పార్టీ జెండాలను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం ర్యాలీగా జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ కు చేరుకోవాలని కోరారు. ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు మొదటి సెషన్, రెండున్నర నుండి ఐదు గంటల వరకు రెండవ సెషన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో గత తొమ్మిది సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను నివేదిక రూపంలో వివరించడంతోపాటు రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. తొమ్మిదేళ్ల కాలంలో పటాన్చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామన్నారు. ప్రధానంగా ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు వేల కోట్ల రూపాయలు కేటాయిం చడంతోపాటు, అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకతతో పనులు చేపట్టామన్నారు. పార్టీకి ప్రభుత్వానికి వారదులుగా పని చేస్తున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు వివరించనున్నట్లు తెలిపారు. ప్రజల చెంతకు వైద్యం అందించడంలో భాగంగా అన్ని మున్సిపాలిటీలు, జిహెచ్ఎంసిల పరిధిలో బస్తీ దవఖానాలు ఏర్పాటు చేసి సత్వర వైద్యం అందిస్తున్నామని తెలిపారు. పటాన్చె రువు పట్టణంలో రూ.300 కోట్లతో నిర్మించి తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుందన్నారు. కేజీ నుండి పీజీ వరకు ఉచితంగా విద్యను అందించాలన్న సీఎం కేసీఆర్ లక్ష్యానికి అనుగుణంగా.. పటాన్చెరువు పట్టణంలో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యను అందిస్తున్నామన్నారు. మన ఊరు మన బడి పథకం ద్వారా 55 ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించడం జరిగిందన్నారు. కాలుష్య రహిత పరిశ్రమల కోసం సుల్తాన్పూర్ లో ఏర్పాటు చేసిన మెడికల్ డివైస్ పార్కులో పెద్ద ఎత్తున నూతన పరిశ్రమలు ఏర్పాటు కావడంతో పాటు, స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ఉస్మాన్ నగర్ లో 400 ఎకరాలను సాఫ్ట్వేర్ పరిశ్రమలకు కేటాయించామన్నారు. ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించాలన్న సమున్నత లక్ష్యంతో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి పల్లెలో వాటర్ ట్యాంకులు నిర్మించి, ఇంటింటికి నల్ల కనెక్షన్లు అందించడంతోపాటు మున్సిపాలిటీల పరిధిలో భారీ రిజర్వాయర్లు నిర్మిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతిపక్ష పార్టీల డిపాజిట్లు గల్లంత కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం.. విద్యలో మూఢత్వం పెంచడమే

నవతెలంగాణ-సంగారెడ్డి

డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడమంటే విద్యలో మూఢత్వం పెంచడమే అని.. డార్విన్ సిద్ధాంతాన్ని మళ్లీ పాఠ్యాంశంలో చేర్చాలిని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి అన్నారు. డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుంచి తొలగించడాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. విద్యారంగంపై ఆర్ఎస్ఎస్ డైరెక్షన్లో బీజేపీ దాడి చేస్తున్నదని ఆరోపించారు. జాతీయోద్యమ వీరులు, హిందు, ముస్లిం ఐక్యతను, గాంధీ హత్య లాంటి సబెక్టులు పాఠ్యాంశాల నుంచి తొలగించడం దుర్మార్గమన్నారు. డార్విన్ సిద్ధాంతం తొలగించడం ద్వారా.. విద్యార్థులు తిరిగి పాత విశ్వాసాలనే నమ్మే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. డార్విన్ పాఠాన్ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.'సైన్స్, చరిత్ర లేకపోతే ఈ దేశానికి భవిష్యత్ లేదు' అన్నారు. ఆర్ఎస్ఎస్ ఈ దేశ చరిత్రను ,పాఠ్యాంశాలు మార్చి తన భావజాలాన్ని తీసుకని రావడాన్ని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్, రమేష్ ఉపాధ్యక్షులు సతీష్, సహాయ కార్యదర్శి రాజేష్, రజినీకాంత్, వాణి, నాయకులు సుధాకర్, వంశీ,హరిష్ పాల్గొన్నారు.

జహీరాబాద్ ఎంఈఓ పై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



జహీరాబాద్ మండలంలో నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అలాగే ఆ పాఠశాల పట్ల ఉదాసీనంగా వ్యవహరించిన ఎంఈఓపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డికి పలువురు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ్ర ఇమ్మయ్య, దుర్గాప్రసాద్ టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎల్. వేణుగోపాల్, జన జాగృతి సేన అధ్యక్షుడు బంగారు కృష్ణ, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతివేల మాణిక్ సంయుక్తంగా మాట్లాడుతూ.. జహీరాబాద్ మండల పరిధిలో ప్రభుత్వ నియమనిబంధనలు పాటించకుండా నడుస్తున్న పాఠశాలలపై ఫిర్యాదు చేసినా ఎంఈఓ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తూ.. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడన్నారు. వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గుర్తింపు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రౌండ్ లేకుండా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా.. మానసిక ఒత్తుళ్లకు లోనవుతున్నా ఎంఈఓ పట్టించుకోకూపోవడం దుర్మార్గమన్నారు. జహీరాబాద్ పట్టణంలో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ తీరుతో 8 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయలేకపోయారన్నారు. కాబట్టి ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంఈఓపై చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిసామన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు పవన్, సురేష్, నవీన్, విజయ్‌కుమార్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

మనం దుర్బలులం.. కానీ నిస్సహాయులం కాదు

- 'వల్నరబిలిటీ'పై ఆతిథ్య ఉపన్యాస్యంలో కేంద్రీయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ప్రమోద్ కె.నాయర్

నవతెలంగాణ-పటాన్‌చెరు



మనమందరం దుర్బలులమే, కానీ నిస్సహాయులం కాదని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని యునెస్కో చెర్ట్ ఇన్ వల్నరబిలిటీ స్టడీస్ ప్రొఫెసర్ ప్రమోద్ కె.నాయర్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎచ్ఎస్ లోని విద్యార్థులను ఉద్దేశించి సోమవారం ఆయన 'వల్నరబిలిటీ' అనే అంశంపె ఉపన్యసించారు. వల్నరబిలిటీ పాఠ్యాంశాలలో పరిశోధన, బోధన, కార్యశాలల నిర్వహణ వంటి పలు రంగాలలో హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయంతో కలిసి జీఎసిహెచ్ఎస్ పనిచేయాలన్న నిర్ణయంలో భాగంగా, ఈ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణవాదం, మానవ హక్కులు, చట్టం వంటి అనేక ఇతర విభాగాలతో కూడా వల్నరబిలిటీ మమేకమై ఉందని ప్రొఫెసర్ ప్రమోద్ అన్నారు. అలాగే వాతావరణ మార్పు, ప్రాంతం వంటి భిన్న రంగాలతో కూడా కలగలిసి ఉందన్నారు. అంటు వ్యాధులు, నిరోధక వెర్షన్లు లేదా ఇతర జీవసంబంధమైన విపత్తులకు మానవులు గురవుతారని, ఇవి మన శరీరాలతో పాటు మన భౌతిక వాతావరణంలోని బాహ్య శక్తులకు కూడా హాని కలిగిస్తాయని ప్రొఫెసర్ ప్రమోద్ తెలిపారు. అమెరికాలో 70 శాతం కాలుష్యం కలిగించే ప్రమాదకరమైన విష రసాయన వ్యర్థాలను ఆఫ్రికన్ అమెరికన్ ప్రజలు నివసించే ప్రదేశాలలో ఎక్కువగా డంప్ చేస్తారని చెప్పారు. అలాగే పలు ఐరోపా దేశాలు విచక్షణా రహితంగా రసాయన వ్యర్థాలను నదులలో పారవేయడం వలన, అవి సముద్రాలకు చేరి, చివరకు అలాస్కా వంటి మంచుతో నిండిన ప్రాంతంలోని ఎలుగుబంట్లలో వ్యాధులకు కారకాలవు తున్నాయన్నారు. సోమాలియాలోని బాలలు, సూడాన్లోని మహిళల వల్నరబిలిటీని కూడా ఈ సందర్భంగా ఆయన వివరించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు జవాబులిచ్చారు.తొలుత, జీఎస్ హెచ్ఎస్ ఇన్చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ డీఆర్పీ చంద్రశేఖర్ అతిథిని స్వాగతించి, విద్యార్థులకు పరిచయం చేశారు.

వీలైనన్నీ ఎక్కువ కేంద్రాలను ప్రారంభించాలి



- ధాన్యం, మొక్కజొన్న పంటలను వెంటనే కొనుగోలు చేయాలి
- అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు.. ఎకరాకు రూ.25,000 ఇవ్వాలి
- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి

వీలైనన్నీ ఎక్కువ వడ్లు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కేవల్ కిషన్ భవన్‌లో సోమవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య మాట్లాడుతూ.. జిల్లాలో అకాల వర్షాలకు, ఈదురు గాలులకు చేతికి వచ్చిన మొక్కజొన్న, వరి రైతులు తీవ్రంగా నష్టపోయరన్నారు. నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించి.. ఎకరానికి రూ.25,000 చొప్పున నష్టపరి హారం వెంటనే చెల్లించాలిని డిమాండ్ చేశారు. వెంటనే వీలైనన్ని ఎక్కువ కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మొక్కజొన్నలు, వడ్లను కొనాలని కోరాం. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి జిల్లా వ్యాప్త ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.యాదవ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి నీరుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కెమికల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి

నవతెలంగాణ-హత్నూర



మండలంలోని వడ్డేపల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న సురభి ల్యాబరేటరీస్ రసాయన పరిశ్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎల్లమ్మ గూడ, చింతల్ చెరు,వడ్డేపల్లి,సాదుల్ నగర్, కోనంపేట, తుర్కల ఖానాపూర్ గ్రామాల ప్రజలు స్థానిక తహశీల్దార్ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. పచ్చని పల్లెల్లో కాలుష్యకారక పరిశ్రమ నిర్మాణం వద్దంటూ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రమేష్ నాయక్, సర్పంచ్ స్వరూప, మాజీ సర్పంచి కృష్ణ మాటాడుతూ.. ఫ్యాక్టరీకి సమీపంలో ఉన్న 6గ్రామాల ప్రజలు కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గత పద్దెనిమిది రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం అన్యాయ మన్నారు. వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న అన్నదాతలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. వివిద పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు స్వచ్ఛందంగా దీక్షలో పాల్గొని ఆందోళన చేస్తున్న అన్నదాతలకు మద్దతుగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి కేటీఆర్ స్పందించి సురభి ల్యాబరేటరీస్ కెమికల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి అన్నదాతలకు న్యాయం చేయాలని కోరారు. ఉప సర్పంచ్ సురేష్‌గౌడ్, మాజీ వీఆర్వో హనుమ ంతరావు, సీపీఐ(ఎం) నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఒంటి కాలిపై నిలబడి వీవోఏల సమ్మె

సమస్యల పరిష్కారం కోసం గత ఎనిమిది రోజులుగా వీవోఏలు సమ్మె చేస్తున్నారు. అయితే సమ్మెలో భాగంగా సోమవారం పలుచోట్ల ఒంటి కాలుపై నిలబడి వారు నిరసన తెలిపారు. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. కాగా తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను ఆపబోమన్నారు.



గుమ్మడిదల



పటాన్‌చెరు



జోగిపేట



కొండాపూర్



కొండాపూర్



సంగారెడ్డి



జిన్నారం

నవతెలంగాణ- గుమ్మడిదల, పటాన్‌చెరు

గుమ్మడి మండల కేంద్రంలో, పటాన్‌చెరులో వీవోఏలు చేపట్టిన సమ్మెను వీఓఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేశ్‌తో కలిసి సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో డ్వాక్రా గ్రూపుల సమన్వయం, రుణాల మంజూరు, వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాల్లో వీవోఏలు అనేక పనులు నిర్వర్తిస్తున్నారన్నారు. అయిన ప్పటికీ వారికి కేవలం రూ.3900ను గౌరవ వేతనంగా ఇస్తున్నారన్నారు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. వారిని వెంటనే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేట చేపట్టిన వీవోఏల సమ్మెలో సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం రు.26000 వేలు ఇవ్వాలన్నారు. రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమ్మెకు అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు, మల్లేశం, యం.యస్ ఇండస్ట్రీస్ బి. ప్రిట్స్ ప్రై. లి జనరల్ సెక్రెటరీ టి. సురేష్‌లు మద్దతు ప్రకటించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓఏల అధ్యక్షులు మల్లయ్య, వీఓఏలు ఆంజనేయులు, వాసవి, విజయ, అశోక్, స్వప్న, సునీత, కవిత, లక్ష్మి, సువర్ణ, సుప్రియ, చంద్రిక, అనిత, భాగయ్య , పోచయ్య, సంజీవ్, వీరమని, హర్ష, మానస, రేణుక తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : తహసీల్దార్ కార్యాలయం వద్ద ఒంటి కాలుపై నిలబడి వీవోఏలు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వీవోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్తంగి నాగేష్ మాట్లాడుతూ.. గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. వీవోఏ లందరినీ సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని.. అభయ హస్తం డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వివోఏలకు సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వీవోఏల సమస్యల్ని పరిష్కరించాలన్నారు. లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వీవోఏల జిల్లా ఉపాధ్యక్షులు రాలు అనిత, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి, కొండాపూర్ సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు, రైతు సంఘం నాయకులు మైపాల్ రెడ్డి, రామచందర్, ఐకెపి వివోఏలు మండల అధ్యక్షులు కార్యదర్శి శీను,సంజీవులు, సహాయ కార్యదర్శి ప్రవీణ్, మధుకర్, లక్ష్మి, సంగీత, అశ్విని, లక్ష్మి, అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

కాగా వీవోఏల సమ్మెలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.రాజయ్య పాల్గొని మాట్లాడారు. వీవోఎలకు కనీస వేతనం రూ.26 వేలతోపాటు, బీమా సౌకర్యం కల్పించాల న్నారు. సెర్ప్ ఐడి కార్డులు ఇవ్వాలని, పావలా వడ్డీ రుణాల ను వెంటనే మాఫీచేయాలన్నారు. అభయస్తం డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. లేని యెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. పార్టీ మండల కమిటీ సభ్యులు రామచందర్, మైపాల్ రెడ్డి, శీను, సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు, వివోఏల సంఘం నాయకులు ప్రవీణ్ కుమార్, లక్ష్మి, విజయలక్ష్మి, కల్పన పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డిలో ఐకేపీ 8వ రోజు వీవోఏలు ఒంటి కాలుపై నిలబడి సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఐకెపి వీవోఏల జిల్లా కమిటీ సభ్యులు వీరేశం మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరవేయడంలో తాము ముఖ్య పాత్ర పోషిస్తున్నామన్నారు. అలాంటి తమపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికా దన్నారు. వెంటనే తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిత, భాగ్యలక్ష్మి యమునా, అశోక్, జాఫర్, కాంతమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట వీవోఏలు చేపట్టిన ధర్నాకు సోమవారం బీజేపీ శ్రేణులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీవోఏలకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. సమస్యలు పట్టించుకోని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నేతలు నర్సింగరావు, రమేష్, రాజిరెడ్డి, జగన్ రెడ్డి, లక్ష్మణ్ రావు, వెంకటేష్ , పద్మారావు, వెంకటేష్, మల్లేష్, బాల్రాజు యాదగిరి, వీరేష్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
మెదక్
మంగళవారం 25 ఏప్రిల్ 2023



మమ్మల్ని పట్టించుకోండి సారూ..



మా మొర ఆలకించి మమ్ములను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-టేక్మాల్

మాగోడు పట్టించుకొని మమ్ములను రెగ్యులర్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు సోమవారం టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయం ముందు, సీఎం కేసీఆర్‌కు పోస్ట్ కార్డుల ద్వారా మొరపెట్టుకుంటున్నారు. ఉద్యోగ నియామ సమయంలో మూడు సంవత్సరాల కాంట్రాక్ట్ బేసిక్ మీద తీసుకొని ఒక సంవత్సరం అదనంగా పని చేయించుకుని రెగ్యులరైజేస్ చేస్తామని మాట ఇచ్చి తప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి గ్రామపంచాయతీలు పట్టుగొమ్మలని, పంచాయతీ కార్యదర్శులు గ్రామ అభివృద్ధికి సారథులు కావాలని చెప్పి మాతో వెట్టిచాకిరి చేయించుకున్నారన్నారు. పోస్ట్ కార్డులకు స్పందించకుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశోక్, కిషోర్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

కంటి వెలుగుతో కంటి సమస్యలు దూరం



ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్ : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంతో కంటి సమస్యలు దూరం కానున్నాయని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని 12వ వార్డు సునీత రెడ్డి కాలనీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చూసుకొని కంటి పరీక్షలు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేయాలని వైద్యులకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ ,జడ్పిటిసి బాబ్య నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, కౌన్సిలర్ లక్ష్మీ నాగేష్ ,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్, నాయకులు ఆంజనేయులు, కృపాచారి, తదితరులు ఉన్నారు.

పెద్దమ్మ గుడి వార్షికోత్సవానికి హాజరైన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలి ఘనపూర్ మండలంలోని సర్దన గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి సోమవారం సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ముదిరాజ్ సంఘ నాయకులు, సేవాసమితి అధ్యక్షులు బాల్ కిషన్ రావు, సభ్యులు కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యుల సమక్షంలో ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టి వీరేశం, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ప్రమోదు, పెంటయ్య, మాజీ ఎంపిటిసి రామచంద్ర గౌడ్, ఆలయ కమిటీ పెద్దలు సత్యనారాయణ, నాగరాజు, యాదగిరి, దేవా గౌడ్, లక్ష్మీనారాయణ సంఘ సభ్యులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని శేరిపల్లి గ్రామానికి చెందిన చెప్యాల గంగారాం (60) ఈ నెల 19వ తేదిన చేపల వేటకు వెళ్ళి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి మృతుని కుటుంబానికి రూ.5000లు ఆర్థిక సహాయంగా పంపారని నార్సింగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకు సహాయాన్ని అందజేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎల్లప్పుడూ ముందుంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ తో పాటు ఎంపీటీసీ సంతోష స్వామి యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజయ్ గౌడ్, శ్రీ రామ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా కృషి చేయాలి



సీపీఓ ఖాసిం

నవతెలంగాణ-చిలిపిచెడు

గ్రామాల్లో ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి వాడాలని, స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా కృషి చేయాలని మెదక్ జిల్లా సీపీఓ (చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్), చిలిపిచేడ్ మండల ప్రత్యేక అధికారి ఖాసిం అన్నారు. సోమవారం చిలిపిచెడ్ రైతు వేదికలో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి స్వచ్ఛభారత్ మిషన్- 2పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా సీపీఓ, మండల ప్రత్యేక అధికారి ఖాసిం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ గ్రామాలు తాడాలలో సంపూర్ణ పారిశుధ్యం పాటించాలన్నారు. అరుబయట మల విసర్జన చేయద్దని ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి వాడాలన్నారు. చిలిపిచెడ్ మండలంను జిల్లాలో ఉత్తమ మండలంగా పేరు రావడానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దామన్నారు. రిసోర్స్ పర్సన్ మైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. 17 రకాల అభివృద్ధి పనులు 2030 వరకు టార్గెట్ లక్ష్యం స్వచ్ఛ భారత్ మిషన్ అని అన్నారు. ప్రొజెక్టర్ ద్వారా స్వచ్ఛభారత్ మిషన్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వినోద, ఎంపీడీవో శశి ప్రభ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గారెడ్డి, శీలంపల్లి సర్పంచ్ కవిత ముకుందా రెడ్డి, ఏపీఓ శ్యామ్, ఈసి భగవాన్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ అడక్ కమిటీ జర్నలిస్టులు



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల టీడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ నూతన అడక్ కమిటీ సభ్యులు సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలలతో సన్మానించారు. అనంతరం వెల్దుర్తి మండల కేంద్రంలో నూతనంగా టీడబ్ల్యూజేఎఫ్ అడక్ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ కన్వీనర్ గౌరవ సభ్యులు కోకన్వీనర్‌లను ఇతర కమిటీ సభ్యులను ఎమ్మెల్యే మదన్ రెడ్డి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడారు. ఈ నూతన కమిటీ ఏర్పాటైన అనంతరం మొదటిసారిగా ఎమ్మెల్యే మదన్ రెడ్డిని కలవడం జరిగిందన్నారు జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానన్నారు. గతంలో మండల కేంద్రంలో జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం జరిగిందన్నారు. మరికొంతమందికి డబుల్ బెడ్ రూమ్ రానందున దిగులు పడవలసిన అవసరం లేదన్నారు. రాని వారికోసం ఎమ్మెల్యే మదన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారికి కూడా వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు

తెలంగాణలో పెరిగే గొర్రెలు పంపిణీ చేయాలి



నవతెలంగాణ-కౌడిపల్లి

తెలంగాణలో పెరిగే గొర్రెలు పంపిణీ చేయాలని యాదవ సంఘం సభ్యులు అధికారులను కోరారు. కౌడిపల్లి శాఖ ఆధ్వర్యంలో తునికి రైతు వేదికలో వివిధ గ్రామాల యాదవ సంఘం అధికారులతో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ మొదటి విడత గొర్రెలు ఇతర రాష్ట్రాల నుంచి పంపిణీ చేయడంతో తెలంగాణలో వాతావరణం పడక ఆహారం తినలేక రోగాల పాలై చనిపోయాయని, ఈ సారి మంచి గొర్రెలు పంపిణీ చేస్తేనే తీసుకుంటామని యాదవ సంఘం నాయకులు అధికారులకు సూచించారు. కౌడిపల్లి మండల వ్యాప్తంగా 9 గ్రామ పంచాయతీలలో 209 మందికి గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉంది. పశువర్ధన శాఖ ఏడి జనార్ధన్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో యాదవ సంఘం సభ్యులకు రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తున్నారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక్కో లబ్ధిదారునికి రూ.1.75 లక్షలు ఉండగా 25% సబ్సిడీకిగాను రూ.43,540లు వారి ఖాతాలో ఈ నెల చివరి వరకు జమ ఉండాలన్నారు. మొదటి విడత లబ్ధిదారులు సకాలంలో డబ్బులు జమ చేసినప్పటికీ గొర్రెల పంపిణీ విషయంలో ఆలస్యం జరిగిందని, దీనికి తోడు పంపిణీ చేసిన గొర్రెలు వెంట వెంటనే చనిపోవడంతో లబ్ధిదారులు నష్టపోయారన్నారు. ఈ సారైనా నాణ్యమైన గొర్రెలు ఇస్తే నష్టం జరగదని యాదవ సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, జెడ్పీటీసీ కవిత అమర్ సింగ్, ఎంపీడీవో శ్రీనివాస్, సార్ రామా గౌడ్, డాక్టర్ రాజు, చెన్నయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ మల్లేష్ యాదవ్, సర్పంచులు సాయిలు, లింగం గౌడ్, ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ అమలు చేయాలి



నవ తెలంగాణ-మెదక్ టౌన్

అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యూటీ అమలు చేయాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి నరసమ్మ అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మెదక్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి బ్రాహ్మజీ, మెదక్ ప్రాజెక్ట్ సీనియర్ అసిస్టెంట్‌లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యూటీని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యూటీ ఇవ్వాలని, వారిని కార్మికులుగా గుర్తించాలని కోరారు. సుప్రీంకోర్టు 2022వ సంవత్సరం ఏప్రిల్ 25వ తేదీన జడ్జిమెంట్ ఇచ్చిందని, తీర్పు ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా నేటికీ ప్రభుత్వం అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో మాత్రం ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం అత్యంత దుర్మార్గమన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల కోసం ఇచ్చే వినతి పత్రాలు తీసుకోవడానికి కూడా అధికారులు మొగ్గు చూపక పోవడం కూడా జరుగుతుందన్నారు. పోరాటాల ద్వారా గ్రాడ్యువిటిని సాధించుకున్నట్లే గ్రాట్యూటీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే వరకు అంగన్వాడి ఉద్యోగులు అందరూ తప్పకుండా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

ఐకేపీ, వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్ : ఐకేపీ, వీవోఏల సమస్యలు పరిష్కరించాలని, ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న వీవోఏ ల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ డిమాండ్ చేశారు. సోమవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో వీవోఏలు ఏర్పాటుచేసిన నిరవధిక సమ్మె కు గ్రామపంచాయతీ కార్మిక సంఘం తరపున మద్దతు తెలిపి ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 17 నుంచి సమ్మె చేస్తున్న సెర్ప్ ఉన్నతాధికారులు కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. వీవోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు రాములు, భాస్కర్, అంజయ్య, స్వామి, రమేష్, బాలమణి, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

7వ రోజుకు చేరుకున్న వీఓఏల సమ్మె.

నవ తెలంగాణ-మెదక్ రూరల్

మహిళా సంఘాలు, వీఓఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత ఏడు రోజుల నుంచి జిల్లా కలెక్టరేట్ ఎదుట టెంట్ వేసుకుని సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పాజీపల్లి సురేష్ హాజరై మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, దేశ రాష్ట్ర భవిష్యత్ మహిళల మీద ఎంతైనా ఉందని అన్నారు. బ్యాంకుల ద్వారా, స్త్రీనిధి ద్వారా అప్పులు ఇప్పిస్తు వీరికి ఆర్థిక అభివృద్ధి తోడ్పడుతూ వారి ఉన్నతికి తోడ్పడుతున్నారన్నారు. వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పోల్. సాయగౌడ్, జిల్లా కమిటీ బాధ్యులు వెంకట్, స్వరూప, కవిత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు దేశానికే ఆదర్శం



ఎంపీపీ పోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ

నవతెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు దేశానికే ఆదర్శం అని ఎంపీపీల పోరం మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అన్నారు. సోమవారం శివంపేట మండల పరిధిలోని గంగాయిపల్లి గ్రామంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీల పోరం మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ కంటి సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలోని 18 సంవత్సరాల వయసున్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగు వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారి శ్యామల వెంకటేష్, ఉపసర్పంచ్ లక్ష్మీ నర్సిములు, మండల పంచాయతీ అధికారి తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ యువత మండల అధ్యక్షులు తాటి పవన్ గుప్త, వైద్య సిబ్బంది డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ మధు, మౌనిక, సూపర్ వైజర్ జయలక్ష్మి, అంగన్వాడీ టీచర్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్



అందరూ ఆరోగ్యంగా ఉన్ననాడే అభివృద్ధి జరుగుతుందని ఏలకుర్తి సర్పంచ్ శ్వేతా చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఏలకుర్తి గ్రామ పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ చింత స్వప్న రవి మాట్లాడారు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఈ అవకాశం ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరన్న, ప్రధాన కార్యదర్శి అవినాష్, ముక్తార్, మోహన్, చైర్మన్, పంచాయతీ కార్యదర్శి మదన్ లాల్, సీనియర్ నాయకులు మానయ్య సత్యగౌడ్, వైద్య బృందం, ఆశ వర్కర్స్, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ప్రతినిధుల సభలు నిర్వహించాలి



ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ రూరల్

ప్రతి ఏటా టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించే వాళ్ళం. ఈ సారి నియోజకవర్గ స్థాయిలో ప్రతినిధుల సభలు నిర్వహిస్తున్నామని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ క్యాంప్ ఆఫీస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా నియోజకవర్గంలో ప్రతినిధుల సభలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టణం లోని వెస్లీ జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతాయని తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 4 వేల మంది ప్రతినిధులతో వెస్లీ గ్రౌండ్స్‌లో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో 12 తీర్మానాలు ప్రవేశ పెడుతున్నామన్నారు. తెలంగాణ రాక ముందు ఎట్లా ఉండే ..తెలంగాణ వచ్చాక ఎట్లా ఉంది అనే అంశాలను చర్చిస్తామని తెలిపారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతామన్నారు. గ్రామ గ్రామాన జెండాలు ఆవిష్కరించి ప్రతినిధుల సభకు రావాలని కోరారు. 9 ఏండ్లలో చేపట్టిన అభివృద్ధి ఫలాలు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ పార్టీ ఏడుపాయల దేవస్థానం చైర్మన్ బాలా గౌడ్ అధ్యక్షులు గంగాధర్, రాగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ భవన నిర్మాణానికి రూ.1.08 కోట్ల విలువైన భూమి దానం



పీఏసీఎస్ చైర్మన్‌కు దానపత్రాలను అందించిన దాతలు

నవతెలంగాణ-నర్సాపూర్

శివ్వంపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పీఏసీఎస్ భవన నిర్మాణానికి కావలసిన ఒక కోటి 8 లక్షల విలువైన 7.20 గజాల స్వంత భూమిని తనతండ్రి స్వర్గీయ పెద్దగౌని లింగయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు దాతలు ప్రసాద్ ట్రస్ట్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది పెద్దగౌని శివకుమార్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు పెద్దగౌని సూర్య కుమార్ గౌడ్‌లు సోమవారం భూమికి సంబంధించిన దానపత్రాలను పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డికి అందించి అందరికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ భూముల విలువలు పెరిగి, రక్తసంబంధాలను సైతం లెక్కచేయకుండా గజం భూమికి సైతం గొడవలు పడుతున్న నేటి సమాజంలో ఇచ్చిన మాట ప్రకారం తన తండ్రి జ్ఞాపకార్థం కోటి రూపాయల విలువైన స్థలాన్ని అందజేసిన హైకోర్టు న్యాయవాది పెద్దగౌని శివకుమార్ గౌడ్ కుటుంబసభ్యులందరికి పీఏసీఎస్ బ్యాంక్ పాలకమండలి తరుపున, శివ్వంపేట మండల రైతులందరి తరుపున, మండల ప్రజలందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ మధు, చిన్న, బ్యాంక్ సిబ్బంది రాములు, బిక్షపతి పాల్గొన్నారు.

రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం



ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-హవేలి ఘనపూర్

రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కూచినపల్లి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వరి ధాన్యం మార్కెట్‌కి తరలించే విషయంలో రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి వరి కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని రైతులకు ఎమ్మెల్సీ సూచించారు. వరి ధాన్యం సేకరణ సమయంలో సేకరణ కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులు, సేకరణ కేంద్రాల నిర్వాహకులపై ఉందన్నారు. తరుగు విషయంలో రైతులకు నష్టం కలగకుండా చూసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఎమ్మెల్సీ సూచించారు. మండలంలో కొచ్చేరువు తాండ, బ్యాతోల్, లింగ సాన్ పల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను సర్పంచులు తారాబాయి జమ్మల నాయక్, శ్రీనివాస్, మైపాల్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి గ్రామ సర్పంచ్ దేవగౌడ్, భారాస నాయకులు కొంపల్లి సుభాష్ రెడ్డి, బోయిని రాజు, మేకల సాయిలు వీరపగారి కిష్టగౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తొగిట మల్లయ్య, గ్రామ రైతులు, ఏఈవో ప్రశాంత్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మితో ఆదుకుంటున్న ముఖ్యమంత్రి



మండల పార్టీ అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

పేదింటి ఆడపడుచులకు మేన మామగా సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఆదుకుంటున్నట్లు మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు సోమవారం మండలంలోని కాళ్లకల్ గ్రామానికి చెందిన బంటు స్వరూప. రేష్మ బేగంలకు మంజూరైన కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల ఎదిగిందంటే తల్లిదండ్రులకు ఎంతో ఇబ్బందిగా ఉండేదని వారి బాధలను గుర్తించి ఆడపిల్ల పెళ్ళికి కళ్యాణ లక్ష్మి ద్వారా లక్ష 116 రూపాయలను అందజేసి ఆదుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందజేస్తూ రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్తు కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందజేసి అటు రైతులను ఇటు ప్రజలను ఆదుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం కాపీ కొట్టే పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇర్ఫాన్‌తో పాటు షాది ముబారక్ కళ్యాణ్ లక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వెంకటయ్య ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీపై గొల్ల కుర్మస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీతహసిల్దార్ గంగా ప్రసాద్, పశు వైద్యాధికారి సుధాకర్ దేశ్ముఖ్,ఎంపీపీ సిద్ధరాములు,వ్యవసాయ అధికారి సతీష్, చల్మెడ ఎంపీటీసీ బాల్రెడ్డి,వ్యవసాయ విస్తీర్ణ అధికారి కావేరి, గొల్ల కుర్మస్తులు తదితరులు పాల్గొన్నారు.

డైట్ సెట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

డైట్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్ : 2023-25 విద్యా సంవత్సరానికిగాను డీసెట్-23 నోటిఫికేషన్ వెలువడినట్లు మెదక్ జిల్లా డైట్ ప్రిన్సిపల్ రమేష్ బాబు సోమవారం తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉపాధ్యాయ శిక్షణ, పూర్వ ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ(డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్) పొందగోరు విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ నెల 25 నుంచి మే 22వ తేదీ వరకు దరఖాస్తులు దాఖలు చేయవచ్చని తెలిపారు. జిల్లా విద్యా శిక్షణా సంస్థ మెదక్ (హవెలిఘనపూర్) యందు 50సీట్లు తెలుగు మీడియం, 50 సీట్లు ఇంగ్లీష్ మీడియం, 50 సీట్లు ఉర్దూ మీడియంలలో, డిపియస్సీలో 50 సీట్లు ఇంగ్లీష్ మీడియంలో కలిపి మొత్తం 200 సీట్లు ఉన్నాయన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రైవేట్ కళాశాలలో 300 సీట్లు ఉన్నాయని వివరించారు.

పట్టాలు ఉన్న వారికి పోజిషన్ చూపించాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ కాలనీలో పట్టాలు ఉన్నవారికి పొజిషన్ చూపించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ నివాసముంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సర్వేనెంబర్ 248/1 భగత్ సింగ్ కాలనీలో 1992లో అసైన్మెంట్ కమిటీ ద్వారా హమాలీ కార్మికులకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. మూడు ఎకరాల స్థలంలో హమాలీ కార్మికులకు 44 మందికి హౌసింగ్ బోర్డ్ ద్వారా రుణాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇచ్చారు. మిగతా రెండు ఎకరాల స్థలంలో 60 మంది హమాలీ కార్మికులకు 2006లో పట్టాలు పంపిణీ చేశారు. నాడు సీడబ్ల్యూసీ గోదాం మూతపడడంతో హమాలీ కార్మికులు పట్టాలు వచ్చినవారు అక్కడ నివాసం ఉండలేక బతుకుతెరువు కోసం వలస వెళ్లారు. నేడు పట్టాలు ఉన్నవారికి పొజిషన్ చూపించాలని మూడు లక్షల గృహలక్ష్మి పథకం కింద లోను ఇవ్వాలని, గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారికి జీవో నెంబర్.58 ప్రకారం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. వ్యవసాయ కార్మికులు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి, రైతు సంఘం జిల్లా నాయకులు లక్ష గౌడ్, ప్రమీల నాగరాణి, అంజమ్మ, రామమ్మ, సక్కుబాయి, దుర్గయ్య, పాషా నజీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూములను కాపాడాలి



నవతెలంగాణ-నర్సాపూర్ : హనుమాన్ ఆలయం భూమితో పాటు పొలాలకు వెళ్లే దారిని కాపాడాలంటూ నర్సాపూర్ మండలం గొల్లపల్లి గ్రామస్తులు ఆ గ్రామ హనుమాన్ ఆలయం వద్ద గ్రామ సర్పంచ్ బోయిని కృష్ణ, ఉప సర్పంచ్ గణేష్ గౌడ్‌ల ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. పురాతన కాలం నాటి హనుమాన్ ఆలయ స్థలంతో పాటు పొలాలకు వెళ్లే రోడ్డును సూర్య ప్రకాష్ అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించి బౌండరీ ఏర్పాటు చేశారని గ్రామస్తులు ఆరోపించారు. హనుమాన్ ఆలయం వద్ద ప్రతిరోజు పూజలు చేస్తామని తెలిపారు. దీంతోపాటు ప్రతి ఏటా బతుకమ్మ, దసరా పండుగ సంబరాలు హనుమాన్ ఆలయం వద్ద నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు. ఆలయ భూమితో పాటు పొలాలకు, చెరువుకు వెళ్లే రోడ్డును కాపాడకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం హనుమాన్ ఆలయం వద్ద సిమెంటుతో బతుకమ్మలు ఆడేందుకు వీలుగా గద్దె నిర్మించుకుందామంటే భూమి ఆక్రమించిన వ్యక్తి విఫలయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. ఆలయ భూమితో పాటు పొలాలకు వెళ్లే రోడ్డును అక్రమంగా ఆక్రమించిన సూర్య ప్రకాష్‌పై చర్యలు తీసుకొని గ్రామస్తులకు న్యాయం చేయాలని గ్రామ సర్పంచ్ కృష్ణ, ఉప సర్పంచ్ గణేష్‌లు కోరారు.

వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ కె గ్రామంలో సోమవారం ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సిద్ధ రాములు మాట్లాడుతూ తెలంగాణలో రైతులు పండించిన యాసంగి వరి ధాన్యాన్ని ప్రతి చివరి గింజ వరకు కొంటామన్నారు. తెలంగాణ వచ్చిన నాటి నుంచి రైతులకు పెద్ద పీట వేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని. కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సమన్యాయం పాటించాలని. దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యం విక్రయిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శేఖర్, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ధరాములు, ఏపీఎం వెంకటస్వామి, ఐకెపి అధ్యక్షురాలు జ్యోతి, సీసీ లక్ష్మి అనిత, బీఆర్ఎస్ నాయకులు దయాకర్, మైపాల్, రాజేందర్, గ్రామస్తులు సత్యనారాయణ రెడ్డి, ముత్యాల మధుసూదన్ రెడ్డి, రాజలింగం గౌడ్, రాజేందర్, నవీన్, కాశరాజు, దుబ్బరాజు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
మంగళవారం 25 ఏప్రిల్ 2023



దేశానికే దిక్సూచిగా తెలంగాణ సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-దుబ్బాక

సీఎం కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచిగా ఉన్నాయని, ఇక్కడి పథకాలను పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో చేపడుతున్నట్లు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. సోమవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో గల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,7,8,9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బత్తుల స్వామి లతో కలిసి మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లిన సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే కనిపిస్తున్నాయన్నారు.దుబ్బాక నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయాధారిత ప్రాంతమని గ్రహించిన సీఎం కేసీఆర్ ఈ ప్రాంతంలో మల్లన్న సాగర్ ప్రాజెక్టును నిర్మించి సాగునీరు అందిస్తున్నారని వెల్లడించారు.ఏఎం సి డైరెక్టర్లు కోనేటి సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు పోసారిగల్ల రాజు, నర్మెట ఏసు రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మల్లేశం, దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ హార్డ్ వర్కర్ పండు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆటంకం.. ఉప సర్పంచ్ రాజీనామా



నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని సంఖాపూర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గజగట్ల కేశవులు సోమవారం ఎంపీడీఓ ఎంపీడీఓ ఆనంద మేరీకి తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ సందర్భంగా కేశవులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ఎంతో ఆశతో ఉప సర్పంచ్ పదివిని చేపట్టానని, 4 సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. అభివృద్ధి పనులు చేపడుదామంటే అడుగడుగునా వార్డు మెంబర్లు అడ్డు పడుతున్నారన్నారు. పనులు చేయలేనప్పుడు తను పదవిలో కొనసాగడం ఇష్టం లేదని అందుకే రాజీనామా చేశానని తెలిపారు. కార్యక్రమంలో కేశవులు తో పాటు గ్రామ మాజీ ఉప సర్పంచ్ రాజయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బాలయ్య, గ్రామస్తులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకు కంటి వెలుగు



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మీనాజీపేట్ గ్రామంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 155 మందికి వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించి 58 మందికి కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా మండల జెడ్పీటీసీ బాలమల్లు యాదవ్ మాట్లాడుతూ అంధత్వ నివారంకై తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. గ్రామస్తులందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడిఓ మేరీ స్వర్ణ కుమారి, తహసీల్దార్ సతీష్ కుమార్, గ్రామ సర్పంచ్ లక్ష్మీ సత్యం యాదవ్, ఎంపీటీసీ నీల శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాణి సహదేవ్ గౌడ్, గ్రామ వార్డు సభ్యులు, ఏఎన్ఎం శ్రీలత, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ సంబరాలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని బద్దిపడగ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా పాఠశాల వార్షికోత్సవ సంబరాలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కళ్యాణి, వైస్ చైర్మన్ గోవిందా చారి తదితరులు హాజరై మాట్లాడారు. విద్యార్థులు అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, బాల్ లక్ష్మి,శశిరేఖ,రాణి, రవళి, విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు గ్రామప్రజలు పాల్గొన్నారు.

'ఈటెల'పై యూత్ కాంగ్రెస్ నాయకుడు కర్ణాకర్ గౌడ్ ఆగ్రహం



నవతెలంగాణ-ములుగు

ఈటల రాజేందర్.. మునుగోడు ఉప ఎన్నికల్లో కేసీఆర్ రూ.25 కోట్లు ఇచ్చినట్లు మీరు చేసిన ఆరోపణలను దమ్ముంటే ఆధారాలతో రుజువు చేయి, లేదంటే ముక్కు నేలకు రాయాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు కరుణాకర్ గౌడ్. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'నువ్వు కూడా ఆరోపణలు చేస్తూ రాజకీయం పబ్బం గడుపుతున్నావా? గత 8 సంవత్సరాల నుంచి తెరాస ప్రభుత్వంలో మంత్రిగా వుంటు ఎన్ని అక్రమ ఆస్తులు సంపాదిచావన్నారు. నువ్వు నీ ఆస్తులు కాపాడుకోవడానికే బీజేపీలోకి వెళ్ళావని ఏద్దేవా చేశారు ఇలాంటి ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తల మనోధైర్యం దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు .

సాహితీవేత్త బాల శ్రీనివాసమూర్తి మరణం తీరనిలోటు



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రముఖ సాహితీవేత్త, తెలంగాణ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గుమ్మన్నగారి బాల శ్రీనివాసమూర్తి ఆకస్మిక మరణం సాహితీ లోకానికి తీరని లోటని జాతీయ సాహిత్య పరిషత్ కవులు ఐతా చంద్రయ్య, ఎన్నవెల్లి రాజమౌళి, ఉండ్రాళ్ళ రాజేశం, వరుకోలు లక్ష్మయ్య, బస్వ రాజ్ కుమార్, డాక్టర్ సుధాకర్ అన్నారు. సోమవారం సిద్దిపేటలో వారు మాట్లాడుతూ బాల శ్రీనివాసమూర్తి వక్తగా, విమర్శకులుగా, రచయితగా పలు ప్రక్రియలలో ప్రముఖంగా నిలిచారని, హైదరాబాదులో గుండెపోటుతో మ రణించడం బాధాకరమని, సిద్దిపేట ప్రాంతానికి చెందిన ఇతను సిద్దిపేట సాహి త్య చరిత్రను ప్రసిద్ధిపేటతో పాటు పలు పుస్తకాల రచనలు చేశారని, ఆయన మరణం సాహితీ లోకానికి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

చౌదర్పల్లి సర్పంచ్‌కు మెదక్ ఎంపీ పరామర్శ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అక్బరుపేట భూంపల్లి మండలం పరిధిలోని చౌదర్పల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరేంకు కుమార్ తల్లి కుమ్మరేంకు గండవ్వ ఇటీవల మృతి చెందారు. సోమవారం దశదిన కర్మ కార్యక్రమానికి మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీ వెంట బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ప్రారంభమైన ఎల్లమ్మ సిద్దయోగం



నవతెలంగాణ మిరుదొడ్డి

మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ సిద్ది యోగం కార్యక్రమాలు వైదిక నిర్వాహకులు వేలేటి ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాశన, అవాహిత దేవత పూజ, అగ్ని ప్రతిష్ట అవాహిత, దేవత హెూమాలు, గంగకు పోవుట, పుట్టకు ధ్వని, లాంటి కార్యక్రమాలను నిర్వహించారు. పోచమ్మ బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహెూత్సవాన్ని తిలకించి, కోరిన కోరికలు తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ


- ఎంపీపీ సాయిలు, సర్పంచ్ కవిత



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రజా ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని ఎంపీపీ సాయిలు అన్నారు. ఆరోగ్య తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీఎం కేసీఆర్ కృషి చేయడం జరుగుతుందన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ సాయిలు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కంటి సమస్యను పరిష్కరించేందుకు కంటి వెలుగు కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవిత ఎంపీటీసీ లలిత, ఉప సర్పంచ్ అమర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు లింగం, పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు సురేందర్, రాజు నరసింహారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

ధర్మాజీపేటలో బీఆర్ఎస్ వార్డు కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 8వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ వార్డు కార్యాలయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ జి.వనిత భూమిరెడ్డి, వార్డు కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ గౌడ్‌తో కలిసి మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎంపీకి కౌన్సిలర్ బాలకృష్ణ గౌడ్ శాలువా కప్పి సన్మానించారు. 7,9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, బత్తుల స్వామి, బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, నర్మెట యేసు రెడ్డి, పోసరిగళ్ళ రాజు, పలువురున్నారు.

వడగండ్ల వర్షానికి వరి పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-చేర్యాల

మండలంలో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి వరి పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ భరోసా కల్పించారు. చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట గ్రామాల్లో వడగండ్ల వర్షానికి నష్టపోయిన వరి పంటలను సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 2 వేల ఎకరాల వరి పంట నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సమగ్ర పంట పరిశీలన చేసిన అనంతరం నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి ప్రభుత్వ పక్షాన నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచ్ లు కత్తుల కృష్ణవేణి,నూనె వెంకటేశం, ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, ఏడిఏ రాధిక,ఎంపీటీసీ గూడూరు బాలరాజు ,కొమురవెల్లి తహసిల్దార్ లక్ష్మీనారాయణ , చేర్యాల ఆర్ఐ రాజేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొమురవెల్లి





వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని అయినాపూర్ గ్రామంలో పంట నష్టపోయిన రైతుల పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారిగా పంటలు నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి గ్రామ పంచాయితీ కార్యాలయంలో లబ్ధిదారుల వివరాలను నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డివిజన్ వ్యవసాయ అధికారి రాధిక, మండల వ్యవసాయ అధికారి నరేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జడ్పిటిసి సిద్దప్ప, వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి, ఐనాపూర్ సర్పంచ్ రమణారెడ్డి, బి, అర్, ఎస్, నాయకులు తలారి కిషన్, వైనాల పరుశరాములు, మాజీ ఎంపీటీసీలు మెరుగు కృష్ణ, జయ రాములు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

- సమగ్ర శిక్ష పాఠశాల విద్య అదనపు సంచాలకులు గాజర్ల. రమేష్



నవతెలంగాణ-కొండపాక

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురావాలని, సమాజాభివృద్ధికి తమ తోడ్పాటును అందించాలని పాఠశాల విద్య అదనపు సంచాలకులు రమేష్ అన్నారు. సోమవారం కుకునూరు పల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే ఆన్లైన్ ప్రగతి పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు, మన బడి పథకం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా రూ. 7,289 కోట్లతో 12 రకాల మౌళిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. పాఠశాల విద్యలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నదన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో రమేష్ సంభాషించి తల్లిదండ్రులను మాట్లాడించి వారి స్పందనలను తెలుసుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేశారు. తల్లిదండ్రుల సమావేశానికి క్రమం తప్పకుండా హాజరయ్యే తల్లిదండ్రులకు రైస్ కుక్కర్లను లక్కీ డ్రా ద్వారా అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డేలో భాగంగా రమేష్ మెడల్స్ అందజేశారు. ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకున్న సర్పంచ్ దంపతులను రమేష్ అభినందించారు. సోమవారం జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ఎక్కువ మంది తల్లిదండ్రులు హాజరవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్, అజిమొద్దీన్, ఉప సర్పంచ్ బాలా గౌడ్, మాజీ సర్పంచ్ నవీన్, అమరేందర్, వార్డ్ మెంబర్లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు గ్రామ గ్రామాన బీఆర్ఎస్ జెండాలు ఆవిష్కరించాలి

- అనంతరం దుబ్బాక సభకు తరలి వెళ్ళాలి
- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

గ్రామ గ్రామాన బీఆర్ఎస్ జండాను మంగళవారం ఆవిష్కరించి దుబ్బాక నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే పార్టీ ప్రతినిధుల సభకు భారీ ఎత్తు న తరలివెల్లాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు జీడిపల్లి రాంరెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దుబ్బాక నియోజక వర్గ స్థాయిలో నిర్వహించే పార్టీ ప్రతినిధుల సభకు భారీ ఎత్తున తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ అధ్యక్షులు సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి తన్నీరు హరీశ్ రావు, మెదక్ పార్లమెంటు సభ్యులు, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డిల ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణుల సభ నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తున్న మన్నారు.నేడు మండలంలోని అన్ని గ్రామాలల్లో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఎగురవేయాలన్నారు. అనంతరం 10 గంటల వరకు నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకలోని కోమటి రెడ్డి రజనీకర్ ఫంక్షన్ హాల్లో నిర్వహి స్తున్న సభకు ప్రజా ప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు తరలి రావాలన్నారు.ఈ సమావేశానికి మండలం నుంచి సుమారు 1000 మంది దుబ్బాక సభకు తరలి రావాలని కోరారు. కార్యక్ర మంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాద గిరి, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు మంగ నర్సింలు, సుతారి రమేష్, మంగలి యాదగిరి, బండారు స్వామి గౌడ్, యాటేల్లి గణేష్, రామారం మల్లారెడ్డి, బండారు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేద్దాం



నవతెలంగాణ-రాయపోల్

విశ్వమేధావి డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహవిష్కరణను విజయవంతం చేయాలని అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వేంపల్లి శ్రీనివాస్ కోరారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహవిష్కరణ కరపత్రం, గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో ఈ నెల ఏప్రిల్ 28 శుక్రవారం రోజున అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్ .అంబేద్కర్ విగ్రహవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవినీతి నిరోధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చేతన, కే. శివకుమార్, జాతీయ మాల మహానాడు అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చందు తదితరులు విచ్చేస్తున్నారన్నారు. కావున చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న అంబేద్కర్ వారసులు, దళిత బహుజన నాయకులు, ప్రజా సంఘాలు ప్రతినిధులు విద్యార్థి నాయకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అంబేద్కర్ విగ్రహవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సూరంపల్లి కుమార్, వేంపల్లి కుమార్, యాదగిరి, వెంకటేష్, సూరంపల్లి రామస్వామి, గుడిపల్లి పరశు రామ్, వేంపల్లి మహేష్, సంభగ సురేందర్, శంకర్, శివ, కనకయ్య, ప్రభాకర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం నుంచి 100కిలోల ముత్యాల తలంబ్రాలు

- రామకోటి రామరాజు కృషి పట్టుదల అభినందనీయం
- ఏసీపీ మడత రమేష్



నవతెలంగాణ-గజ్వేల్

భద్రాచలం నుంచి వచ్చిన 100కిలోల ముత్యాల తలంబ్రాలకు సోమవారం కృష్ణాలయంలోని రామాలయంలో భక్తులు స్వాగతం పలికారు. ఈ కార్యమానికి ఏసీపీ మడత రమేష్ పాల్గొని మాట్లాడుతూ రామ తత్వం విశ్వ జనీతమైనదని అటువంటి నామాన్ని నేడు వేలాది భక్తులచే లిఖింపజేస్తూ గజ్వేల్ పట్టణానికి భద్రచల సీతారాముల కళ్యాణ తలంబ్రాలను భక్తులకు అందించాలనే ఆలోచనతో 100 కిలోల ముత్యాల తలంబ్రాలను తీసుకురావడం రామకోటి రామరాజు కృషి, పట్టుదల అభినందనీయమన్నారు. రామకోటి భక్త స్థాపించి గత 25 సంవత్సరాల నుంచి చేస్తున్న నిర్విరామ కృషి ఫలితంగా భద్రాచల దేవస్థానం వారు భక్త రామదాసుగా కీర్తించి, ఘనంగా సన్మానించి 100 కిలోల ముత్యాల తలంబ్రాలను ఇవ్వడం వారి భక్తికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు, కృష్ణాలయం అధ్యక్షులు ఎలగందుల రాంచంద్రం, ఉప్పల వెంకటేశం, దూబకుంట మైత్రాములు, అంతునూరి శివకుమార్, అత్తెల్లి లక్ష్మయ్య, ధార రాంచంద్రం, బండి వెంకట్ నర్సయ్య, తుమ్మ శ్రీను, ఆంజనేయులు, వేములవాడ కనకచారి, కరాటే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్వీఎం వైద్య శిబిరానికి మంచి స్పందన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో ఆర్వీఎం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని సర్పంచ్ వంగ కుమార్ అన్నారు. సోమవారం నంగునూరు మండలం పాలమాకుల ఏర్పాటు చేసిన కొత్త కంటి వైద్య శిబిరంలో 252 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 36 మంది వివిధ వ్యాధులతో బాధపడుతున్నట్లు తెలిసింది. వారందరినీ త్వరలోనే ఆర్వీఎం హాస్పిటల్‌కు సంబంధించి వాహనంలో తరలించి ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించడం సంతోషించదగ్గ విషయమన్నారు. గ్రామస్తులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్య సేవలు అందించిన డాక్టర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జ్యోష్ణ, చైత్ర,ప్రభాస్, హర్షవర్ధన్ రెడ్డి, స్వాతి, కిరణ్, మార్కెటింగ్ సిబ్బంది కళ్యాణ్, ప్రకాష్, లక్ష్మణ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పైలేరియా కిట్లు పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నుండి వచ్చిన ఫైలేరియా కిట్లను సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడుతూ మద్దూరు ప్రాథమిక ఆరోగ్యమైన పరిధిలో 113 మంది ఫైలేరియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని ఆమె తెలిపారు ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన కిట్లను స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందించినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి ఆరిఫ్ సిహెచ్ఓ శేషగిరి హెల్త్ అసిస్టెంట్ రఘు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనంత గిరిపల్లి పాఠశాల విద్యార్థుల ఔదార్యం



నవతెలంగాణ-వర్గల్

తాము చదువుతున్న పాఠశాలలో చివరి రోజు అంటే సహజంగా ఆ విద్యార్థులు పార్టీ అనో,డాన్స్ లు అనో మరేదో వేడుక చేసుకోవడం సహజం. కానీ వర్గల్ మండల అనంతగిరి పల్లి ప్రాథమిక పాఠశాల 5వ తరగతి విద్యార్థులు మాత్రం విభిన్నంగా ఆలోచించారు. ఆ పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసుకొని వెళ్ళే సందర్భంలో పాఠశాల పేరు గుర్తు ఉండేలా సరి కొత్త కార్యక్రమం నిర్వహించారు. ప్రజ్ఞాపూర్ ఆశా జ్యోతి కేంద్రం చిన్నారుల కోసం గ్రామంలో నిధి సేకరించి దాని ద్వారా వచ్చిన 5,500 రూపాయలతో ఆ చిన్నారులకు చెప్పుల జతలు, నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కమిటీ చైర్మన్ తుమ్మల స్వామీ, గ్రామ నాయకులు యేల్లంకుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఐకాన్ అవార్డు సేవా పురస్కారానికి ఎంపీటీసీ ఎంపిక



నవతెలంగాణ-నంగునూరు

అంబేద్కర్ ఐకాన్ అవార్డు సేవా పురస్కారంకు నంగునూరు మండలం సిద్దన్నపేట ఎంపీటీసీ బెదురు తిరుపతి ఎంపికయ్యారు. సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతి మెయిన్ హాల్లో జరిగిన కీర్తి డాన్స్ అకాడమీ అంబేద్కర్ జయంతి సందర్భంగా అవార్డును బహూకరించారు. కరోనా నేపథ్యంలో సామాజిక సేవలో ముందుండి వివిధ కుటుంబాలకు ఆర్థిక, వైద్య, గృహ అవసరాల సామాగ్రి అందించి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. అక్కెనపల్లి, సిద్దన్నపేట ఎంపీటీసీ బెదురు తిరుపతికి అంబేద్కర్ ఐకాన్ అవార్డును పొందడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గుల మధుసూదన్, ఫిలిం డైరెక్టర్ బాబ్జి, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, న్యూమరాలజిస్ట్ దైవజ్ఞశర్మ, కీర్తి ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకురాలు బిందు లిమా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-కొండపాక

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన రాజీవ్ రహదారి మంగోల్ ఎక్స్ రోడ్ వద్ద చోటు చేసుకుంది. కుకునూరు పల్లి ఎస్ఐ పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం కుకునూరు పల్లి గ్రామానికి చెందిన బొగ్గుల రాములు (46) తన ద్విచక్ర వాహనంపై గ్రామం నుంచి మంగోల్ గ్రామానికి వెళ్తుండగా హైదరాబాద్ నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన విధి నిర్వహణలో ఉన్న డాక్టర్ అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

కారుణ్య నియామకాలు నింపడం సంతోషకరం


- జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా ప్రజా పరిషత్ ఏర్పాటు చేసిన నాటి నుంచి మొట్టమొదటి సారిగా నలుగురికి కారుణ్య నియామకం క్రింద కార్యాలయ సహాయకులుగా ఉద్యోగ నియామకం చేయడం సంతోషంగా ఉందని జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ గతంలో ఉద్యోగపరంగా జిల్లా పరిధిలో పనిచేస్తూ మరణించినందున వారి కుటుంబ సభ్యులకు జిల్లా పరిషత్ ద్వారా జిల్లాలో ఖాళీగా వున్న మండలాలలో పోస్టింగ్ ఇచ్చినందునకు చాలా సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.రమేష్, సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప కామరాతి కల్యాణోత్సవం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని జనగామ గ్రామంలో కురుమల ఆధ్వర్యంలో బీరప్ప కామారాతి కళ్యాణ మహెూత్సవాన్ని సోమవారం ఘనంగా జరిపారు. వారం రోజుల పర్వదినాల్లో భాగంగా అంగరంగ వైభవంగా నిర్వహించి బీరప్పకు మహిళలు పెద్ద ఎత్తున బోనాలు చేశారు. భాజా భజంత్రీలతో ర్యాలీ నిర్వహించి కుల ఆచారాల ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఈ పండుగను నిర్వహిస్తామని, కానీ కొన్ని కారణాల వల్ల 25 సంత్సరాల తరువాత జరుపుతున్నామని ఈ సంవత్సరం పెద్ద పండుగ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి అయిలయ్య, గంభీరపు బీరయ్య, నకిర్తి కరుణాకర్, గౌడ రమేష్, రవి, వేణు, బాబన్న, సున్నపు రాజయ్య, బీరయ్య కురుమ కులస్థులు, మహిళలు పాల్గొన్నారు.

వివాహ వేడుకలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు ,పాములపర్తి మాజీ సర్పంచ్ మేకల చంద్రకళ కనకయ్య ముదిరాజ్ పెళ్ళి రోజు వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,గజ్వేల్ మున్సిపల్ కౌన్సిలర్లు గుంటుక రాజు,రవి,ముదిరాజ్ సంఘ జగదేవపూర్ మండలాధ్యక్షులు రాగుల రాజు, బీఆర్ఎస్ నాయకులు సాయిని మహేశ్, టి.అజయ్ రెడ్డి, పాపోల్ల రాజు తదితరులున్నారు.

అల్మాయిపేట జాతరలో మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని అల్మాయిపేట గ్రామంలో సోమవారం జరిగిన బీరప్ప జాతర ఉత్సవాల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అల్మాయిపేట మాజీ సర్పంచ్ రవిశంకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు అనిల్, నాయకులు నర్సింలు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా ద్వారా రూ.5లక్షల ఎల్వోసీ అందజేత



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు మన్నే అశోక్ అనారోగ్యంతో మృతి చెందాడు. అయితే రైతు బీమా ద్వారా ఆయనకు రూ.5లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాన్ని అశోక్ భార్య విజయలక్ష్మికి జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందనడానికి రైతుబీమా పథకమే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ విజయ్ కుమార్, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, ఆగం రాజు, వెంకటేశం, ఏఈఓ అస్మిత తదితరులు పాల్గొన్నారు.



అన్నారంలో బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామంలో జరుగుతున్న బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో.. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కాటా శ్రీనివాస్‌గౌడ్, నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. వారిని ఆలయ నిర్వాహకులు ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై, మహిళా కానిస్టేబుల్‌పై షర్మిల దాడి సరికాదు



నవతెలంగాణ-కొండాపూర్

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సై, మహిళా కానిస్టేబుల్ మీద వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల దాడి సరికాదని బీఆర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైస్ రాజశేఖర్‌రెడ్డి భార్యగా విజయలక్ష్మికి, కూతురుగా షర్మిలకు మంచి అభిమానం ఉండేదన్నారు. అయితే వారు చేస్తున్న కొన్ని పనులతో ఆ అభిమానం రోజురో జుకూ తగ్గిపోతున్నదన్నారు. సోమవారం రోజున పోలీసులపై షర్మిల దాడి చేయడం, దొబ్బడం, పోలీసులను గాడిదలు కాయండి అని దురుసుగా మాట్లాడడం మంచి పద్దతి కాదన్నారు. పోలీసులు లేనిది ఏ ప్రజా ప్రతినిధి కూడా బహిరంగంగా బయటికి రాలేడన్నారు. పోలీసు వ్యవస్థను అవమానపర్చొద్దని.. పోలీసులపై షర్మిల, విజయలక్ష్మిల దాడులను ఖండిస్తున్నామన్నారు.



పేదింటికి నీలం మధు సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మంగంపేట్ గ్రామానికి చెందిన గౌరిగారి అంజమ్మ కుటుంబం ఆర్థిక ఆర్థికపరమైన ఇబ్బం దులతో సతమతమవుతున్నది. ఈ విషయం తెలిసి.. బాధిత కుటుం బానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ రూ.5000 ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ మేరకు సోమ వారం స్థానిక మంగం పేట ఎన్ఎంఆర్ యువ సేన ప్రతినిధి బృందం స్వ యంగా అంజమ్మ కుటుంబాన్ని పరామర్శించి సదరు సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గణేశ, రఘు,శ్రీనివాస్ బృందం, మాంగం పేట గ్రామస్థులు పాల్గొన్నారు.



బలగానికి ఎంపీపీ కృతజ్ఞతలు

నవతెలంగాణ-జిన్నారం

సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవ వేడుకలకు హాజరై విజయవంతం చేసిన ఆత్మీయ అభిమాన బలగానికి జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు కాంగ్రెస్ నేత దమ్మగౌనీ రవీందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. వావిలాల గ్రామంలో అశేష జన్సందోహం వివిధ రాజకీయ పక్షాల నేతలు, మిత్రులు, శ్రేయోభిలాషుల మధ్యన వేడుకలు అంగరంగ వైభవంగా అందరి ఆశీర్వాదాలతో విజయవంతంగా నిర్వహించినందుకు సోమవారం ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు.



వేసవి సెలవుల్లో జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు వేసవి సెలవుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హెచ్ఎం సఫియా సుల్తానా సోమవారం అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేశారు.



పేద కుటుంబానికీ ఎంపీపీ సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని వావిలాల గ్రామంలో అంబేద్కర్ కాలనీకి చెందిన ఎంకమొల్ల దుర్గయ్య మృతి చెందాడు. ఈ విషయం తెలియడంతో.. మృతుని కుటుంబానికి జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు రవీందర్‌గౌడ్ సోమవారం ఐదు వేల రూపాయల సాయం అందించారు. ఈ కార్యక్ర మంలో వార్డు మెంబర్లు డప్పు సాయికుమార్, కరుణాకర్ గౌడ్, ఎర్రోళ్ల నరసింహ, బండి వెంకటేష్, మహేష్, ఎల్లేష్, బాబు, మహేష్, తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ ప్లీనరీని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-సదాశివపేట

బీఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన.. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్, మాజీ శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో నేడు(మంగళవారం) జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పార్టీ ప్లీనరీ సమావేశానికి కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం సదాశివపేట మండల క్యాంప్ క్యారాలయంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజల సమక్షంలో పార్టీ జెండా ఎగురవేసి.. కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి సంగారెడ్డిలో జరిగే పార్టీ ప్లీనరీకి హాజరుకావాలన్నారు.

ఆధారాలతో ఆరోపణలు చేయండి

సమాధానం ఇచ్చేందుకు సిద్ధం

- చిల్లర రాజకీయాలు మానుకోండి
- ప్రతిపక్షాలకు ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ హితవు



నవతెలంగాణ-అమీన్‌పూర్

ఆధారాలతో కూడిన సహేతుక ఆరోపణలు చేస్తే సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అధికార పార్టీని బదనాం చేయాలన్న కుటిల బుద్ధితో చిల్లర ఆరోపణలు చేస్తే ప్రజలు చీత్కరించుకుంటారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలకు హితవు పలికారు. అమీన్పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన అమీన్పూర్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతుంటే.. మరోపక్క ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధిని చూసి ఓర్వలేక అర్థరహితమైన ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. మున్సిపల్ పరిధిలోని శంభునికుంట చెరువు పరిధిలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కబ్జాలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల విమర్శిస్తున్నాయని, ఇవి పూర్తిగా నిరాధారమైన ఆరోపణలన్నారు. గతంలో సర్వే ఏజెన్సీ ఇచ్చిన రిపోర్ట్ పై వివిధ రకాల విమర్శలు రావడంతో తిరిగి సర్వే చేయాలని ప్రభుత్వానికి ఇప్పటికే విన్నవించామన్నారు. దీంతోపాటు పటాన్చెరు పట్టణంలోని సాకిచెరువు పరిధిలోని సర్వేనెంబర్ 620లో మాజీ ఎమ్మెల్యే నరసింహారెడ్డితో పాటు బలహీన వర్గాలకు చెందిన పది ఎకరాల సీలింగ్ పట్టా భూమిని ఎఫ్‌టీఎల్‌లో చూపిస్తూ అప్పటి సర్వే బృందం రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు. ఈ అంశంలోనూ తిరిగి సర్వే చేయాలని ప్రభుత్వానికి అప్పీలు చేయడం జరిగిందన్నారు. ప్రతి రోజు ప్రతిక్షణం ప్రజల్లో తిరుగుతూ ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పని చేస్తుంటే.. ప్రతిపక్ష పార్టీలు తమ ఉనికి కోసం ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. అసైన్మెంట్ భూములను కొనుగోలు చేస్తూ క్రయ విక్రయాలు నిర్వహించే కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే జైపాల్ సైతం బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. ఆధారాలతో ఆరోపణలు చేస్తే సమాధానాలు ఇవ్వడానికి ఎల్లప్పుడూ తమ సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి, వైస్ చైర్మెన్ నందారం నరసింహా గౌడ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవితానికి దారి చూపే దీపం చదువు



నవతెలంగాణ-జహీరాబాద్

'చదువు' అనే దీపం జీవితానికి దారి చూపుతుందని.. ఎన్ని కష్టాలైనా అధిగమించి ప్రతి ఒక్కరూ చదువులమ్మ బాటలో నడవాలనీ సంగారెడ్డికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా. రజని అన్నారు. మంగళవారం శ్రామిక్ విజ్ఞాన కేంద్రం, జహీరాబాద్ ఆధ్వర్యంలో నడుస్తున్న హౌసింగ్ బోర్డ్ మరియు ఆర్యనగర్ బస్తీ ఈవెనింగ్ లెర్నింగ్ సెంటర్ల ప్రథమ వార్షికో త్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా డా.రజని హాజర య్యారు. బడికి దూరమైన పిల్లల్ని బడిలో చేర్చడమే కాకుండా వారి స్థాయి మెరుగుపర్చడానికి ఈవెనింగ్ లెర్నింగ్ సెంటర్లను నిర్వహిస్తున్నందుకు శ్రామిక్ విజ్ఞాన కేంద్రాన్ని ఆమె అభినం దించారు. శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ట్రస్టీ మరియు మన లైబ్రరి వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎ.విజయలక్ష్మి మాట్లాడుతూ బడికి దూరమైన పిల్లల్ని, డ్రాప్స్ అవుట్స్ ని గుర్తించి వారికి విద్యాబుద్ధులు నేర్పించడమే లక్ష్యంగా శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కృషి చేస్తున్నదని వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ సంవత్సర కాలంలో తమ అనుభవాల్ని పంచుకున్నారు. సభలో విద్యార్థులు తాము నేర్చుకున్న గేయాలు ఆలపించి, నృత్యాలు ప్రదర్శించారు. సభలో శ్రావిక్ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ శ్రీ బి రాంచందర్, కార్యదర్శి డా.కె.శివబాబు, ట్రెజరర్ మహిపాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు టీచర్ రామచంద్రయ్య, టీచర్ షేక్ వలి, వ్యాపారవేత్త వెంకటేశం, మహిళాసంఘం నాయకురాలు పూలమ్మ, కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్తేర్ రాణి, టైలరింగ్ సెంటర్ ఇన్చార్జి శ్వేత, ఇంకా ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు శ్రీ అశోక్ సిరిసి, నర్సింలు, చంద్రప్ప, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, ఐ.ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

వీవోఎల సమ్మె నివారణకు తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. వీవోఏల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వానికి ఎన్ని వినతులు ఇచ్చినా పరిష్కారం చేయని పక్షంలోనే వీవోఏలు సమ్మెలోకి వచ్చారన్నారు. వీరి సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు అశోక్, అన్నపూర్ణ, మజీద్, లక్ష్మీ, అనుసుజ తదితరులు ఉన్నారు.

నేటి బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు జయప్రదం చేయాలి



నవతెలంగాణ-జిన్నారం

నేడు(మంగళవారం) బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరిం చుకుని.. గ్రామ గ్రామాన జెండా పండుగ తోపాటు.. బైక్ ర్యాలీ, ఇతర కార్యక్రమాలతో విజయవంతంగా చేపట్టాలని బీఆర్ఎస్ మండలా ధ్యక్షులు నాయి కోటి రాజేష్ పిలుపునిచ్చారు. సీఎం, బీఆర్ ఎస్ అధ్యక్షులు కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో.. పటాన్చెరువు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరు జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు నేడు ఘనంగా జరగనున్నాయన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని అన్నీ స్థాయిల ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఉదయం 9:00 గంటల వరకు అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగర వేయాలన్నారు. వెంటనే ఉదయం 9:30 నిమిషాల వరకు కొడకంచి గురుకుల పాఠశాల చౌరాస్తాకు అన్ని గ్రామాల నుంచి కార్య కర్తలు బైక్ ర్యాలీతో రావాలన్నారు. అక్కడి నుంచి ఉదయం 10:00 గంటల నుండి కొడకంచి చౌరస్తా నుండి బైక్ ర్యాలీగా జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ కు భారీగా తరలి వెళ్లాలన్నారు.

విద్యుద్ఘాతంతో పంచాయతీ కార్మికుడు మృతి



(ఫైల్)

నవతెలంగాణ-సదాశివపేట

ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని చెక్ చేస్తుండగా.. ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై పంచాయతీ కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం.. వెంకటా పూర్ పంచాయతీలో బ్యాగరి ఏవా న్ మల్టీపర్పస్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. అయి తే గ్రామంలో గల ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని చెక్ చేస్తుండగా..ఒక్కసారిగా విద్యుద్ఘాతానికి గురై మృతి చెందాడు. అయితే విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఏవాన్ మృతి చెందాడని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి. ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మండలంలోని చాలా గ్రామాల్లో విద్యుద్ఘాతానికి గురైన ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నా.. విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కాగా ఏవాన్ మృతుకి విద్యుత్ అధికారులు బాధ్యత వహించి.. రూ.20 లక్షల నష్టపరిహారం అందజేయ ాలన్నారు. ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహ రించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బాలాజీనగర్‌లో మోరీలతో తీవ్ర ఇబ్బందులు





నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పటంలోని 30వ వార్డు బాలాజీనగర్‌లో మోరీ నిండి నీళ్లు రోడ్డుపైకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మోరీ నిండడంతో.. ఇంట్లో నుంచే వచ్చే నీరు వెళ్లకుండా నానా అవస్థలు పడుతున్నామని బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసనతో రోగాల బారిన పడాల్సి వస్తుందని వాపోతున్నారు. నెలలు తరబడి మోరీ నిండినా.. మున్సిపల్ అధికారులు నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. ఇంటి పన్ను క్రమం తప్పకుండా కడుతున్నా.. మున్సిపల్ నుంచి ఎలాంటి సేవలు అందడం లేదని ఆవేదన చెందుతున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి కాలనీ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సీఎం సహాయనిధి పేదలకు ఓ వరం



నవతెలంగాణ-కల్హేర్

అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం.. వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న పేదలకు సీఎం సహాయనిధి ఓ వరంగా మారిందని నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. కల్హేర్ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన దశరథ్ కుమారుడు సుశాంత్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.15,500, కల్హేర్ గ్రామానికి చెందిన సంజీవ్ కుమార్ కుమారుడు సంతోష్‌కు రూ.36,000, మీర్ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన రుబెన్ కుమారుడు ప్రకాష్‌కు రూ.1,00,000, శంకరంపేట్ మండలంలోని బుజిరాన్పల్లి గ్రామానికి చెందిన పోచయ్య కుమారుడు నర్సయ్యకు రూ.16,000 సీఎం సహాయ నిధి చెక్కులను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పేదల ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబిఆర్ ఫౌండేషన్ చైర్మెన్ మహారెడ్డి రోషన్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలి, జెడ్పీటీసీలు నర్సింహారెడ్డి,రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మున్సిపల్ చైర్మెన్ రుబీనా నజీబ్, ఏఎంసీ చైర్మెన్ కుమారులు అభిషేక్ షెట్కార్, బాచేపల్లి పిఎసిఎస్ చైర్మెన్ సంగారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గా రెడ్డి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ బాషిత్,సర్పంచ్ లు నవాబ్ పటేల్, పుండ్లిక్ ,బాలాజీ పటేల్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, నాయకులు నారాయణ,మహిపాల్, పోలీస్ సంగారెడ్డి, మారుతి రెడ్డి, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రేపటి అంబేద్కర్ జనజాతరను జయప్రదం చేయాలి





నవతెలంగాణ-సదాశివపేట, కొండాపూర్

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రేపు(బుధవారం) జరిగే మహనీయులు పూలే, అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సదాశివపేటలో, కొండాపూర్ మండల పరిధిలోని మారేపల్లిలో సోమవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సదాశివపేటలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి. అశోక్, మారేపల్లిలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రామచందర్ మాట్లాడుతూ..మహనీయులు మహాత్మ జ్యోతిరావ్ పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన జాతర(ఆట పాట మాట)ను జిల్లా కేంద్రంలో రేపు నిర్వహిస్తున్నామని.. పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డిలోని ఐబి నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నీలి దండు కవాతు ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సి.కాశిం, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, ఉద్యమ గాయకురాలు స్వర్ణక్క, బహుజన వాగ్గేయ కారులు మచ్చ దేవేందర్, డిక్కీ సౌత్ ఇండియా ఉపాధ్యక్షులు చంటి రాహుల్ కిరణ్‌లు వస్తున్నారన్నారు. కాగా నేడు దేశంలో రోజురోజుకు మితిమీరుతున్న మతోన్మాదం.. మైనార్టీలను, వివిధ జాతుల ప్రజలను అయోమయంలోకి నెడుతున్నదన్నారు. అంతే బీజేపీ కాకుండా పాలకులు రాజ్యాంగానికి బదులు మనువాదాన్ని అమలు చేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంలో రాజ్యాంగ పరిరక్షణకు మరో పోరాటం తప్పదని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఈ దేశంలోని దళిత బహుజనులు రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమానికి సిద్ధమవ్వాలని అందుకు బిసి,ఎస్సి,ఎస్టి, మైనారిటీలు బహుజనులు అందరూ కలిసి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సదాశివపేటలో మండల అధ్యక్షులు టీ. మల్లేశం, దాసు, ఆనంద్, మహేష్, కొండాపూర్‌లో కేవీపీఎస్ నాయకులు బాబురావు, వెంకన్న అశోక్,ఆనంద్,అనిల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేత



నవతెలంగాణ-సదాశివపేట

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిజాంపుర్-కేలో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సోమవారం ప్రొగ్రెస్‌కార్డ్సను ఉపాధ్యాయులు రామకృష్ణ, ప్రవీణ్‌కుమార్ అందించారు. నేటి నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు కావడంతో.. ప్రదానోపా ధ్యాయులు మురార్జి అధ్యక్షతన సోమవారం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి.. సీనియర్ ఉపాధ్యాయులు రామకృష్ణ, ప్రవీణ్‌కుమార్ తల్లిదండ్రుల సమక్షంలో విద్యా ర్థుల అభివృధి గురించి చర్చించారు. ప్రతీ సంవత్సరం వార్షిక పరీక్షలు ముగియగానే పాఠశాలల విద్యార్థులకు ప్రొగ్రెస్ కార్డులు అందిస్తారు. కానీ ఈ సారి ఆన్‌లైన్‌లో నమోదైన మార్కుల వివరాలను ఇచ్చారు. ఏడాదిలో అన్ని పరీక్షల మార్కులను ఐఎస్ఎంఎస్ (ఇన్‌ఫర్మేషన్ సెక్యూరిటీ మేనేజ్ మెంట్ సిస్టం) పోర్టల్‌లో ఇప్పటికే టీచర్లు ఎప్పటి కప్పుడు నమోదు చేశారు. సోమవారం ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసి ప్రగతి పత్రాలను విద్యార్థులకు అందించారు. దీని ద్వారా పారదర్శకతతో పాటు విద్యార్థులకు ఎప్పుడైనా ఇవి అందుబాటులో ఉండనున్నాయి. ఈ నెల 25నుంచి జూన్ 11 వరకు ప్రభుత్వం వేసవి సెలవులను ప్రకటిం చింది. పాఠశాలలు తిరిగి జూన్ 12న ప్రారంభం అవుతాయి. కొత్త పాఠశాలలో చేరే విద్యార్థులు టీ.సీతో పాటు ఈ ఆన్లైన్ ప్రగతి పత్రం తీసుకెళ్ళాలిసి వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్ స్వప్న, ప్రధానోపాధ్యా యులు మురార్జీ, ఉపాధ్యాయులు రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్‌ను సందర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు



నవతెలంగాణ-సంగారెడ్డి

డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలను పురస్కరించుకొని.. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సంగారెడ్డిలోని ఎస్సీ హాస్టల్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ సోమవారం సందర్శించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చెప్తున్న మాటలకు, హాస్టల్‌లో ఉన్న సౌకర్యలకు పొంతన లేదని ఆరోపించారు. హాస్టల్ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నదని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు కేటాయించాలని.. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కె. అశ్వంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్రమాది యెల్లయ్య ఉపాధ్యక్షులు.రవేందర్,కోశాధికారి బుచప్ప, అవన్, సురేష్, మురారి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-పటాన్‌చెరు, జిన్నారం

పటాన్‌చెరు డివిజన్ సబ్ స్టేషన్ల పరిధిలోని విద్యుత్ ఉప కేంద్రాల్లో, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులందరూ నేటి(మంగళవారం) ఉదయం నుంచి సమ్మెకు వెళ్తున్నట్టు H-82 యూనియన్ పటాన్‌చెరు డివిజన్ అధ్యక్షు డు రఘు, కార్యదర్శి మౌలానా తెలిపారు. సోమవారం వారు విలే కరులతో మాట్లా డుతూ.. 23వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబ ద్ధీకరిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపో య యన్నారు. ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్లు రద్దుచేసి ఏపీఎస్ఈబీ రూల్స్ ను అమలు చేయాలని.. విద్యా అర్హతను బట్టి కార్మి కులకు రెగ్యులర్ ఉద్యోగులగా కన్వర్షన్ మరియు వైద్య సదుపాయాలు అందజేయాలని డిమాండ్ చేశారు. యూనియన్లకు అతీతంగా సమ్మెకు మద్దతుగా కార్మికులు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్,శ్రీశైల, సుధాకర్, ముర ళి, నవీన్‌చారి, విరేశ్ నాగేందర్, సురేందర్ రెడ్డి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని టీపీఎస్ఎఫ్ మండలాధ్యక్షుడు కిషోర్ పవర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ నిర్ణయించిన కార్యచరణలో భాగంగా సీఎం కేసీఆర్‌ను అడ్రస్ చేస్తూ పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టినట్టు తెలిపారు. ఈనెల 28లోపు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాని యెడల నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వనజ, జనరల్ సెక్రెటరీ రజిని, కోశాధికారి లోకేష్, ఉమెన్స్ కన్వీనర్ లావణ్య పాల్గొన్నారు.

చల్మెడలో బీరప్ప కామరతుల కళ్యాణ మహెూత్సవం

హాజరైన పలువురు రాజకీయ నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సోమవారం బీరప్ప కామారతి కళ్యాణ మహెూత్సవం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మైనంపల్లి రోహిత్ రావు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి,లు హాజరై వేరువేరుగా బీరప్ప కామారతిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొల్ల కుర్మ సంఘ సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్లకుర్మ సంఘ కులస్తులు ఐకమత్యంతో బీరప్ప కామారతిల కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. గొల్ల కురుమలకు కేసీఆర్ ప్రభుత్వం గొర్రెలను అందించి వారికి ఉపాధి చూపించడం జరుగుతుందన్నారు. బీరప్ప కామారతి దయవల్ల రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సుభిక్షంగా పండాలని ఆ బీరప్పను వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సిద్ద రాములు, జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్, గ్రామ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, ఎంపీటీసీ బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆకుల మహేష్, వెంకటేశం, అబ్దుల్ అజీజ్, జాల పోచయ్య వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, లక్ష్మీ నర్సింలు, నాగరాజు, గర్గుల శ్రీనివాస్, స్వామి, శివ, కాంగ్రెస్ నాయకులు లింగం గౌడ్, నసీరుద్దీన్, పంజా మహేందర్, మధుసూదన్ రెడ్డి, చింతల స్వామి, మారుతి, వినోద్, ముత్యాల మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,కాకి రాజయ్య గొల్ల కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాసాయిపేట్ మండల వాసికి దళిత రత్న అవార్డు ప్రధానం

హర్షం వ్యక్తం చేసిన సర్పంచ్, గ్రామ పెద్దలు



నవతెలంగాణ-వెల్దుర్తి

భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జన్మదిన సందర్భంగా మాసాయిపేట నూతన మండలానికి చెందిన మెదక్ జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షుడు స్వామికి దళిత రత్న అవార్డును మంత్రి కొప్పుల ఈశ్వర్ అందజేశారు. ఈ మేరకు మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, ఎస్సీ ఎస్టీ చైర్మన్ డాక్టర్ శీనన్న, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మనోరబాద్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మహిపాల్ రెడ్డిలు సోమవారం స్వామిని ఘనంగా సర్భానించారు. మాసాయిపేట మండల వాసి స్వామికి దళిత రత్న అవార్డు రావడం పట్ల సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్దిరాం గౌడ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మాసాయిపేట యాదగిరి, ఉప సర్పంచ్ నాగరాజ్ పిఏసిఎస్ డైరెక్టర్ నర్సింలు, మాజీ సర్పంచ్ నాగరాజు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రగతిపత్రాల జారీ

నవ తెలంగాణ-మెదక్ టౌన్

స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశంలో విద్యార్థులకు ప్రగతి పత్రాలను జారీ చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు రేఖ తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల బోధన అభ్యసన ప్రక్రియలో పరీక్షల అనంతరం మూల్యాంకణం జరిపి విద్యా కమిటీ వైస్ చైర్మన్ వేణు చేతుల మీదుగా విద్యార్థులకు తరగతి ఉపాధ్యాయులు ప్రగతి పత్రాలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వివిధ విషయాలలో వెనుకబడిన విద్యార్థులు ఆయా సబ్జెక్టులను ప్రాక్టీస్ చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా పిల్లలను ఎండలో తిరగనివ్వకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యా కమిటీ చైర్మన్ శోభ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయుల సేవలు సంతోషదాయకమని వచ్చే విద్యా సంవత్సరానికి రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జెండా పండుగలను విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం సందర్భంగా రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఎగురవేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మనోహరాబాద్ లో ఉమ్మడి మండలాల పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి. వైస్ ఎంపీపీ విటల్ రెడ్డి. రాష్ట్ర నాయకులు భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్లతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్టు తెలిపారు దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను తీసుకువస్తూ ప్రజలను ఆదుకుంటున్నాడని ప్రజా సంక్షేమం కోరుకుంటున్న టీఆర్ఎస్ పార్టీకే ప్రజల మద్దతు ఉందని ఆయన పేర్కొన్నారు. ఆవిర్భావ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండాలను ఎగురవేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు పంజా బిక్షపతి, పరికిబండ సర్పంచ్ పూల అర్జున్, నాయకులు ఇర్ఫాన్ రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



సీసీ హాజరవ్వడంపై పలువురి అభ్యంతరం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని కల్లేపల్లి, పెరుకబండ, రేగులపల్లి, గుగ్గిల్ల, బెజ్జంకి క్రాసింగ్, దాచారం, లక్ష్మిపూర్, బేగంపేట, తిమ్మాయిపల్లి, వడ్లూర్, గాగీల్లపూర్, ముత్తన్నపేట, తోటపల్లి, దేవక్కపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కడగండ్ల కవిత అయా గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఏఎంసీ పాలకవర్గం సభ్యులు, అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సెర్ప్ ఉద్యోగులు, బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సీసీ హాజరుపై మహిళ సభ్యుల అభ్యంతరం

గతంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం యందు పలు అవతకవలకు పాల్పడి విచారణను ఎదుర్కొంటున్న సీసీ మళ్లీ యథావిగా కొనుగోలు కేంద్రం ప్రారంభానికి హాజరవ్వడంపై గ్రామంలోని మహిళ సంఘాల సభ్యులు అభ్యంతరం తెలిపారు. గత కొనగోళ్లలో పలు అవతకలకు పాల్పడి విచారణ ఎదుర్కొంటున్న సీసీకి వత్తాసు పలికేల ఏపీఎం వ్యవహరిస్తున్నాడని పలువురు రైతులు అగ్రహం వ్యక్తం చేశారు. బేగంపేట గ్రామంలో గత కొనుగోలు కేంద్రంలో పనిచేసిన నిర్వహకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రోజు వారిగా హజరు పట్టిక, వ్యయాలను రికార్డులందు నమోదు చేయడం, పని చేయని వారి పేరునా వేతనాలు తీసుకోవడం, పని చేసిన వారు జీవోకు వ్యతిరేకంగా అధికంగా రోజువారి కూలీ తీసుకోవడం, నిర్వహాకుల వద్ద నుంచి సీసీ నగదును బదిలీ చేసుకోవడం వంటి అంశాలు విచారణలో బహిర్గతమయ్యాయని వెంటనే సీసీని తొలగించి ఏపీఎం అధికారి తన చిత్తశుద్దిని చాటుకోవాలని గ్రామ మహిళ సంఘాల సభ్యులు హెచ్చరించారు. సీసీ హాజరవ్వడంపై ఏపీఎం నర్సయ్యను వివరణ కోరగా మంగళవారం కొనుగోలు కేంద్రానికి వెళ్లి నిర్వహణ కమిటీ సభ్యులతో చర్చించి సీసీపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

29న చలో హైదరాబాద్ జయప్రదం చేయాలి

నవతెలంగాణ కొండపాక



మండల పరిధిలోని వెలికట్ట గ్రామ హమాలి వర్కర్స్ సమావేశము సోమవారం రోజున వెలికట్ట చౌరస్తా వద్ద నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి హాజరై మాట్లాడుతూ నిత్యం హమాలీ కార్మికులు గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్నారని వారికి ఎలాంటి గుర్తింపు లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న రాష్ట్ర కమిషనరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు హమాలీ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. హమాలీ కార్మికులు ఒకరోజు పని నిలిపివేస్తే రవాణా ఎక్కడికక్కడ స్తంభించిపోతుందని గుర్తు చేశారు. అలాంటి కార్మికులకు ప్రభుత్వం వెంటనే స్పందించి ఒకే రకమైన కూలీరేట్లను నిర్ణయించి గ్రామీణ హమాలీలకు ఐకెపి, కోఆపరేటివ్ సొసైటీల ద్వారానే కూలి రేట్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య నర్సయ్య హమాలీ వర్కర్స్ మండల అధ్యక్షులు ఎర్రబోయిన కనకయ్య, కార్మికులు బర్మ యాదయ్య, ఎర్రబోయిన చంద్రయ్య, పెరుగు నర్సింలు, బండి రాజు దొమ్మాటన శ్రీనివాసు, యాసరేని వెంకటయ్య, ఉడతల చంద్రయ్య, అమ్ముల యాదయ్య,పెరుగు ఐలయ్య, వాసరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్సై సందీప్ రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ ఆసుపత్రులు నిర్వహి స్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మనోహరాబాద్ ఎస్సై సందీప్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ర్యకల హేమలత శేఖర్ గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగుడలో ఏఐజి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని మనోహరబాద్ ఎస్ఐ సందీప్ రెడ్డి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ క్యాంప్ నిర్వహించిన ఏఐజి హాస్పిటల్ యాజమాన్యానికి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ క్యాంప్ లో షుగర్ బీపీ, హైట్, వెయిట్ మొదలు పరీక్షలు స్కానింగ్ ఉచితంగా చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్ ఏఐజి సిబ్బంది డాక్టర్ వినీత్ నర్స్ సరిత ప్రవళిక సుష్మిత సాయికుమార్ రాము, కార్యదర్శి నందిని, వార్డు సభ్యులు పెంటమ్మ, భవాని, శ్రీనివాస్, పద్మ, ఆంజనేయులు, నాయకులు నర్సింలు, కృష్ణ, నర్సయ్య, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేటి నియోజకవర్గస్థాయి ప్లీనరీని విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్న ప్లీనరీ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. సోమ వారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ ప్లీనరీ సమావేశం 11 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ముందుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు వారి వారి గ్రామాల్లో 8 గంటల వరకు బీఆర్ఎస్ పార్టీ జెండాలు ఎగర వేయాలన్నారు. అనంతరం నర్సాపూర్ సాయి కృష్ణ గార్డెన్‌లో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగచంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబళ్ల బిక్షపతి , నాయకులు జగదీష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ విద్యార్థులకు ప్రోగ్రెసివ్ కార్డులు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ 1,2,3, అంగన్వాడి పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాలలో చేరడానికి సంబంధించిన ప్రోగ్రెసివ్ కార్డులను సోమవారం బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు ప్రోగ్రెసివ్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు బాల్యం నుంచే క్రమశిక్షను అలవర్చుకోవాలన్నారు. బాల్యంలో కష్టపడితేనే భవిష్యత్తులో సుఖపడతారని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పద్మా నర్సింలు, అంగన్వాడి ఉపాధ్యాయులు, అంగన్వాడి విద్యార్థులు అంగన్వాడి సహాయకులు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భారతమ్మ, పంచాయతీ కార్యదర్శి మౌన, అంగన్‌వాడీ టీచర్లు శీలత, జయమ్మ, అరుణ, బాలింతలు, చిన్నారులు, తదితరులున్నారు.

అర్జీదారులకు న్యాయం చేసే విధంగా పనిచేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-కొండపాక : ప్రజావాణికి వచ్చే ఆర్జీదారులకు న్యాయం జరిగే విధంగా పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చిన అర్జిదారుల నుంచి జిల్లా అదనపు పాలనాధికారి శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి ఎంతో నమ్మకంతో తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి వస్తున్నారని అంతే నమ్మకంగా అర్జిదారులకు న్యాయం చేసే విదంగా పని చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. భూసంబంధిత, రెండు పడకగదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు ఇతరత్ర మొత్తం కలిపి (53) దరఖాస్తులు ప్రజావాణి కార్యక్రమానికి వచ్చాయి. జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మీ కిరణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాకు అత్యాశ

తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్ : 'కేంద్ర హోం మంత్రి హోదాలో ఉన్న అమిత్ షా కులమతాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడ వచ్చునా. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని అమిత్ షాకు అత్యాశ ఉంది' అని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. సోమవారం సీఎం మినీ క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాలలో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేశారా? తెలంగాణ రాష్ట్రంలో రెచ్చగొట్టే విధంగా అమిత్ షా మాట్లాడడం సిగ్గు చేటన్నారు. దేశంలో ప్రతి మతానికి, కులానికి, భాషకు హక్కులు కల్పించే రాజ్యాంగం మనదని గుర్తు చేశారు. ముస్లిం రిజర్వేషన్ రద్దు విషయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశం మొత్తం కేసీఆర్ నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. మంగళవారం గజ్వేల్ నియోజకవర్గం బీ ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం పట్టణంలోని మహతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, ఉమర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి





సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

నవతెలంగాణ-సిద్దిపట అర్బన్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా పంచాయతీ అధికారి ఆఫీసులో డివిజనల్ పంచాయితీ అధికారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని , రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం వివక్షత చూపుతోందని ఉద్యోగ భద్రత లేవుకనీస వేతనాలు లేవు చట్టబద్ధమైన పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు నోచుకోని పరిస్థితి ఉందని మల్టీపర్పస్ వర్కరు విధానంతో తీవ్ర పని ఒత్తిడి పెరిగిందని అందుకు తగ్గ వేతనాలు లేవని స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల పూర్తయినా ఈ మధ్యనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి నిర్వహించుకున్న భారత రాజ్యాంగం ప్రకారం పీఏప్ ఎస్ఐ చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయకపోవడం చాలా దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల పేరుతో అనేక అవార్డులు తీసుకుంటున్నారు తప్ప క్రింది స్థాయిలో పనిచేసే పంచాయతీ సిబ్బంది పట్ల చట్ట బద్ధమైన సౌకర్యాలు అమలు చేయడం లేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు కొత్త పిఆర్సి ప్రకారం రూ.19000ల పీఏప్ ఈయస్ఐ సౌకర్యాలు ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాల సీఎం స్వయంగా ప్రకటించిన ఇన్సూరెన్స్ సౌకర్యం 2 లక్షల రూపాయలు అమలులో లేదని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులను ఐక్యం చేసి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే మేడే సందర్భంగా కార్మికులు అన్ని గ్రామాల్లో సీఐటీయూ జెండా ఎగురవేయలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు బర్మా కొమురయ్య, తునికి మహేష్, సీఐటీయూ జిల్లా నాయకులు అమ్ముల బల్ నర్సయ్య, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగాభవాని కల్యాణ మహోత్సవం

హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గంగాభవాని ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం గంగ భవానీ కల్యాణ మహోత్సవాన్ని గ్రామంలో గంగపుత్రుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాభవాని దేవి కళ్యాణం నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. అమ్మవారి దయతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లింగం గౌడ్, పంజా మహేందర్, మారుతి, నసీరుద్దీన్, మధుసూదన్ రెడ్డి, చింతల స్వామి, వినోద్, సులేమాన్, మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, గంగపుత్ర సంఘ



సభ్యులు మంగిలి పల్లి రమేష్, బాలరాజు, బాల నర్సు, స్వామి, రవి, సత్తయ్య, పోచయ్య, ముత్తయ్య, బాల్ నర్సింలు, యాదగిరి పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణిపై గొల్ల కుర్మలకు అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వెంకటయ్య ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీపై గొల్ల కుర్మస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులను ప్రోత్స హించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ గొర్రెల అభివృద్ధి పథకాన్ని 2017లో ప్రవేశపెట్టి గొల్ల కుర్మలను ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్నా రన్నారు. ఈ పథకం లబ్ధి పొందేందుకు గొల్ల కుర్మస్తులు స్థానికంగా ఉన్న పశు వైద్యాధికారికి తమ ఆధార్ కులధృవీకరణ పత్రం బ్యాంక్ పాస్ బుక్,నామిని ఆధార్ జతచేసి అందజేయా లన్నారు.ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ గంగా ప్రసాద్, పశు వైద్యాధికారి సుధాకర్ దేశ్ముఖ్,ఎంపీపీ సిద్దరాములు, వ్యవసాయ అధికారి సతీష్, చల్మెడ ఎంపీటీసీ బాల్రెడ్డి,వ్యవసాయ విస్తీర్ణ అధికారి కావేరి, గొల్ల కుర్మస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ధాన్యాన్ని రాష్ట్రమే కొంటుంది

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ : మెదక్ ఎంపీ

నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్ర సర్కారు కొనబోమని ఇబ్బందులు పెట్టిందని, సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి కనుకే ఆ ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొంటుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో దుబ్బాక పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, పిఏసి ఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డిలతో కలిసి ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలేశ్వరం జలాలతో సిద్దిపేట జిల్లాలోని రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్లను నింపుతున్నారని తద్వారా



ఇక్కడి భూములన్ని పచ్చగా మారాయన్నారు.మరో వారం రోజుల్లోగా దుబ్బాక నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరలు పొందాలని కోరారు. పిఏసిఎస్, ఏఎంసి డైరెక్టర్లు కాచం నాగార్జున, మహమ్మద్ ఖలీల్, బోడోల్ల దేవరాజు, కోనేటి సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు రాజమౌళి, దొమ్మాట భూపాల్,హార్డ్ వర్కర్ పండు పాల్గొన్నారు.

ఘనంగా బండ్ల ఊరేగింపు

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ రంగనాయక స్వామి ఆలయంలో గోదారంగనాథుల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం సుప్రభాత సేవ, ఆరాధన, తిరుప్పావై, ప్రాబోధకి ఆరగింపు, స్వామి వారి దివ్య గరుడవాహనసేవ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు ఎండ్ల బండ్లను ఆలయం చుట్టూ ఊరేగించారు. బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించడానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ గ్రామ సర్పంచి అచ్చంగారి భాస్కర్, ఉప సర్పంచి భారతమ్మ, ఆలయ చైర్మన్ తుప్పతి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, మొర్సు కరుణాకర్ రెడ్డి, సాయిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఆత్మ కమిటీ



డైరెక్టర్ సంతోష్ రెడ్డి, కొండపోశమ్మ ఆలయ డైరెక్టర్ మాదవరెడ్డి, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ చారి, జి.గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఆకుల అనిల్,పుట్ట రవి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రంగనాయక స్వామి భక్తులు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులున్నారు.

అంగన్‌వాడీలలో వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మర్కుక్

అంగన్‌వాడీలలో అందించే పౌష్టికాహారాన్ని చిన్నారులకు, బాలింతలకు తప్పనిసరి తీసుకోవాలి పాములపర్తి సర్పంచ్ తిర్మల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాములపర్తి, వర్ధరాజ్ పూర్ గ్రామ అంగన్‌వాడీ లలో వేరు వేరుగా వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో వర్ధరాజ్ పూర్ సర్పంచ్ ప్రవీణ్, అంగన్‌వాడీ టిచర్లు,ఎఎన్ఎంలు,తదితరులున్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

నవతెలంగాణ సిద్ధిపేట రూరల్



చెత్త కుప్పలో ప్రభుత్వ మందులు కథనానికి సోమవారం నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అధికారులు సందర్శిం చి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భం గా డిప్యూటీ డీఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో విచారణ చేస్తామన్నారు. చెత్తకుప్పలో పడేసిన మందులు నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించినవి కావని తెలిపారు. మందుల బ్యాచ్ నెంబర్ ఆధారంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించామని చెప్పారు. చెత్తకుప్పలో పడేసిన మందుల బ్యాచ్ నెంబర్ల ఆధారంగా మందులు ఎక్కడ సరఫరా చేశారు? అనేది పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ టీం మెనేజర్ శ్రీనివాస్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాపురెడ్డి లు పాల్గొన్నారు. ప్రభుత్వ మందులు తనిఖీ చేసేందుకు వచ్చిన అధికారులు ఆస్పత్రి రికార్డులు నమోదు లేవని, వేరే ఇతర వ్యక్తులు వచ్చి ఆస్పత్రి పక్కన పడిసినట్లు ఆరోపణలు చేయడంతో అధికారులపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వ్యవహరించిన తీరుపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో పోచమ్మకు బోనాల సమర్పణ

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా నెత్తిన భోనంతో డప్పుచప్పుల్లతో అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. సకాలంలో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో మెదలాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మండల ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం, గ్రామశాఖ గౌరవ అధ్యక్షులు తిప్పారపు నరసింహస్వామి, ఉపాధ్యాక్షుడు గూడూరి రవీందర్, మల్లేశం, రాములు, మల్లేశం, శ్రీనివాస్, ఉల్లెంగుల చిన్నలింగాచారి, సదానందం, నరేష్, రేవోజు లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, శ్రీనివాస్, స్వామి, కనకయ్య, తిప్పారపు చిన్నస్వామి, మధు, రవి, సురేష్, సతీష్, కిరణ్, తాటోజు యాదగిరి, వనపర్తి రమేష్, బాలకనకయ్య, శరత్, రాజు, రాకేష్, హరీష్, భూపాల్‌చారి, మైపాల్, మహిళలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోహెడ



వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలోనె ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తడిసిన నారాయణరెడ్డి, వార్డు సభ్యులు అనురాధ శేఖర్, పులి జ్యోతి మధు, ముప్పిడి గోపాల్‌రెడ్డి, చామంతుల తిరుపతి, జాలిగం దుర్గయ్య, బోయని యాదయ్య, కార్యదర్శి రమేష్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బండమీది రాజమౌళి, ఫ్యాక్స్ డైరెక్టర్ కొత్తూరి మనోహర్, ఐకేపీ సీసీ కొంకటి రాజమౌళి, నాయకులు పరివేద కొమురయ్య, పిల్లి ప్రకాష్, తిప్పారవేని భాస్కర్, సీఏ రేఖ, ఐకెపి సిబ్బంది, హమాలి సంఘ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మంచి విద్యను అందిస్తున్న సెంట్ జోసెఫ్ పాఠశాల

నవతెలంగాణ- గజ్వేల్



మంచి విద్యను అందిస్తున్న సెంటు జోసఫ్ పాఠశాల ఉపాధ్యాయులను అభినందించాలని గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. సోమవారం పాఠశాల వార్షికోత్సవానికి హాజరైన మాట్లాడారు. ఉన్నత విద్యను అందిస్తూ దశాబ్దాల కాలంగా గజ్వేల్ లో సెండ్ జోసఫ్ మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిందన్నారు. ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేసే విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ తీర్చిదిద్దుతున్నారు. ప్రతి సంవత్సరం తరగతుల వారిగా విద్యార్థుల ప్రతిభను బట్టి అప్గ్రేడ్ చేస్తున్నారని ఆయన అన్నారు. క్రమశిక్షణ పట్టుదలతో విద్యార్థులు చదివి అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్రెజిల్ మేరీ, జోసఫ్ మేరీ, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి' సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ మెదక్ రూరల్

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రమేష్ తో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారుల నుంచి 70 వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్ రావు, రవి ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్, కమలాకర్, రజాక్, శ్రీనివాస్ గౌడ్, జెంలా నాయక్, సుధాకర్, నాగరాజ్, సార శ్రీనివాస్, తదితర అధికారులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

నవతెలంగాణ-దుబ్బాక

హమాలీ కార్మీకులందరికీ భవన నిర్మాణ కార్మికుల వలే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఈ నెల 29న హైదరాబాద్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా దుబ్బాకలో సీఐటీయూ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ 50 కిలోలకు మించిన బరువులు నిషేధించాలన్నారు. పని గంటలు, పని



భద్రత, గుర్తింపు కార్డులు, కనీస కూలి, పీఎఫ్, ఈఎస్ఐ, 55 సంత్సరాలు పైబడిన వారికి రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని, చట్టబద్ధ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఐకేపీ హమాలీలకు ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలన్నారు. ప్రమాద బీమా, ఆరోగ్యబీమా సౌకర్యాలు కల్పించాలనీన్నారు. ప్రభుత్వ గోదాంలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. హమాలీలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కంపెల్లి భాస్కర్, హమాలి కార్మీకులు యాదిరెడ్డి, రాములు, మైపాల్, బాబు, సాయినాథ్, రవి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాలు, జిమ్మిక్కులు తప్ప చేసిందేమీ లేదు

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక ఉప ఎన్నికల్లో జిమ్మిక్కులు చేసి అబద్ధాలాడి గెలిచిన ఎమ్మెల్యే దుబ్బాక అభివృద్ధికి చేసిందేమీ లేదని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇది ఓర్వలేకనే తెలంగాణకు రావాల్సిన ఎన్నో నిధులకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుపడుతుందని మండిపడ్డారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడారు. ఈ నెల 25న నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకలోని కోమటిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి,ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ,పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజమౌళి, దుబ్బాక నియోజకవర్గం హార్డ్ వర్కర్ పండు,బిఆర్ఎస్ అక్బర్ పేట భూంపల్లి మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి,దుబ్బాక మండల మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్,ఏఎంసీ డైరెక్టర్లు దేవరాజ్, సుధాకర్,ఎంపిటిసిలు,సర్పంచ్లు, పలువురు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం వెంటనే ప్రారంభించాలి

బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్

నవతెలంగాణ-అక్కన్నపేట

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు సెంటర్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణ కంటి నరేష్ రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కోతల మొదలై దాదాపు 20 రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించ కపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొనుగోలు కేంద్రంలో కనీసం మౌలిక వసులు కల్పించకుండా సెంటర్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. అకాల వర్షాలతో ధాన్యం తడిస్తే అక్కన్నపేట మండలంలో కనీసం అధికారుల పర్యవేక్షణ కరువైందని రైతులు సెంటర్లలో ఇబ్బందులు పడుతుంటే వాళ్లకు మనోధైర్యం కల్పించాల్సిన అధికారులు ఏసీ గదులలో విశ్రాంతి తీసుకుంటున్నారని వారన్నారు. పోలీస్ అధికారులు అక్కడికి చేరుకొని వ్యవసాయ అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడించి రేపటి నుంచి కొనుగోలు సెంటర్



ప్రారంభిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాత ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి ,బైరి శ్రీనివాస్ గొల్లపల్లి సదానందం, రాగి శ్రీనివాస్, మణికంఠ, గుజ్జుక శ్రీధర్, కుమారస్వామి, బండి రవీందర్పు,లి శ్రీనివాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు

పుస్తకం ఆవిష్కరణ

నవతెలంగాణ-అక్కన్నపేట

రామవరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న బద్దిపడిగ రమేష్ రచించిన" విద్యా సాహితీ నౌక 'పుస్తకం ఆదివారం ప్రపంచ పుస్తక దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ లోఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో ప్రధానోపాధ్యాయులకు సన్మానం చేశారు. అనంతరం లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు రమేష్ పాఠశాలకు సేవలు అందిస్తూ, ఉపాధ్యాయులకు కార్యాచరణ చేస్తూ,విద్యార్థుల భవిష్యత్తు కొరకు అనునిత్యం కష్టపడుతున్నారని అన్నారు. రామవరం పాఠశాలలో బోధిస్తూ పుస్తకం రాయడం చాలా అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి నర్సి%శీ%హారెడ్డి, ఉపాధ్యాయులు చంద్రరేడ్డి,



శ్రీనివాస్, వీరప్రకాష్, కల్ రాం,కిషన్ నాయక్, ఇంద్ర, భవాని, యువకులు వినీత్, చందు, ప్రశాంత్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాలకు ఉపయోగపడే స్థలాన్ని రక్షించండి

నవ తెలంగాణ-దౌల్తాబాద్



మండల కేంద్రంలోని స్వయంభూ శంభు లింగేశ్వర ఆలయం గుట్ట వద్ద గల సర్వే నెం. 868 లో గతంలో 2002 సంవత్సరంలో 65 మంది బీడీ కార్మికులకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం పట్టాలిచ్చింది. ఇట్టి ప్లాట్లను వేరే ఒక చోటకు మార్చాలని మాజీ సర్పంచ్ అది వేణుగోపాల్‌తో పాటు పలువురు గ్రామస్తులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.బీడీ కార్మికులకు కేటాయించిన ఈ స్థలములో ఆలయ ముఖద్వారము, అబ్బాయికి భక్తులు వెళ్లేందుకు మెట్ల మార్గము ఉందని ఇట్టి స్థలము ఆనుకొని టిటిడి కళ్యాణ మండపం,రైతు వేదిక , సత్యనారాయణ స్వామివారి దేవస్థానం, కస్తూర్బా గాంధీ పాఠశాల,సివిల్ సప్లయ్ గోదాములు, ఆదర్శ పాఠశాల ఉన్నాయని, ప్రజా అవసరాల కోసం ఉపయోగపడే ఇట్టి స్థలాన్ని కొంతమందికి కేటాయించడం వల్ల మండల కేంద్రంతోపాటు చుట్టుపట్ల గ్రామానికి ఇబ్బందిగా ఉంటుంది. 65 మంది బీడీ కార్మికులకు గుట్ట వెనుక భాగంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ల వద్ద ఫ్లాట్లు కేటాయించాలని ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. వారితో పాటు మాజీ సర్పంచ్ భద్రయ్య, కుమ్మరి నర్సింలు, బ్యాగరి రాజు, రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

రెండో వార్డులో మెడికల్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని రెండవ వార్డులు సోమవారం మున్సిపల్ చైర్మన్ అకుల రజిత వెంకన్న రెండవ వార్డ్ కౌన్సిలర్ బొజు రమాదేవి రవీందర్ మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండవ వార్డులో ప్రతి గల్లీలో సీసీ రోడ్డు తో పాటు పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత, హెల్త్ సూపర్వైజర్ కనుకయ్య ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

కళ్ళు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సోమవారం ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసమూర్తికి తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్క అనిల్ గౌడ్, సిద్దిపేట జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి పచిమట్ల శ్రీకాంత్ గౌడ్ వినతి పత్రం ఇచ్చారు. గీత కార్మికులకు రావలసిన ఎక్స్రేషియా, ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి జారిపడి మరణించిన, తాత్కాలిక గాయాల పాలైన గీత కార్మికుల రావలసిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఆసుపత్రిలో వైద్యం ఉచితంగా అందేలా వైద్య బీమా అందించాలని వినతిపత్రంలో కోరారు.